RNI No: TGTEL/25/A2649

VOICE OF PRAJALU

# వాయిస్ ఆఫ్ ప్రజలు

ప్రజల గొంతుక - నిజం కోసం..

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMABAD ADILABAD

హైదరాబాద్ | గురువారం, మే 28, 2026 | తెలుగు దినపత్రిక | సంపుటి:1 | సంచిక : 38 | పేజీలు: 8 | వెల : రూ.1



మైత్రీవనం చౌరస్తాలో

## ఎన్టీఆర్ విగ్రహం..

నేడు ఆవిష్కరించనున్న సీఎం రేవంత్



# కర్ణాటకలో నాయకత్వ మార్పు దిశగా వేగంగా అడుగులు

### ::: మే 30న కొత్త సీఎం ప్రమాణ స్వీకారం

బెంగుళూర్ మే 27.; కర్ణాటకలో నాయకత్వ మార్పు దిశగా వేగంగా అడుగులు పడుతున్నాయి. మంగళవారం దిల్లీలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, అగ్రనేత రాహుల్ గాంధీతో కర్ణాటక సీఎం సిద్దరామయ్య, ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్ సమావేశమైన తర్వాత పరిణామాలు వేగంగా మారిపోతున్నాయి. సీఎం సిద్దరామయ్య గురువారం రాజీనామా చేస్తారని విస్తృత ప్రచారం సాగుతోంది. ఈ నేపథ్యంలో సిద్దరామయ్య గురువారం గవర్నర్‌ను సమయం కోరడం, నాయకత్వ మార్పుపై అప్పుడే మాట్లాడతానని చెప్పడం ప్రాధాన్యం సంతరించుకుంది. కాగా మే 30న కొత్త సీఎం ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు కాంగ్రెస్ వర్గాల సమాచారం.

**శివకుమార్తో ఆల్పాహార సమావేశం**

మంగళవారం దిల్లీలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, అగ్రనేత రాహుల్ గాంధీతో జరిగిన భేటీలో నాయకత్వ మార్పుపై అసలు చర్చే జరగలేదని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ స్పష్టంగా చెప్పినప్పటికీ మార్పు దిశగా అడుగులు పడుతున్నాయి. ముఖ్యమంత్రి సిద్దరామయ్య గురువారం కర్ణాటక గవర్నర్ థావర్‌చంద్ గెహ్లోత్ అపాయింట్‌మెంట్ కోరినట్లు సీఎంఓ వర్గాలు తెలిపాయి. కాంగ్రెస్ వర్గాల సమాచారం ప్రకారం సిద్ధరామయ్య తన రాజీనామాను గవర్నర్ గెహ్లోత్‌కు సమర్పించే

(మిగతా 2వ పేజీలో)

ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే కల్లాల్లో

## తడిసి ముద్దయిన వడ్లు

ఆంక్షలు లేకుండా


ప్రతి గింజనూ కొనుగోలు చేయాలి

మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు



సిద్దిపేట : సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండల కేంద్రంతో పాటు గోనపల్లి, ఇబ్రహీంనగర్ గ్రామాల్లోని వడ్ల కొనుగోలు కేంద్రాలను మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు సందర్శించారు. అకాల వర్షాలకు తడిసిన ధాన్యాన్ని ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కొనుగోలు కేంద్రాల్లో కన్నీళ్లు పెట్టుకుంటున్న రైతులను కలిసి..అధైర్యపడొద్దని, అండగా ఉండి కొట్లాడతామని భరోసా ఇచ్చారు. ప్రభుత్వం సకాలంలో వడ్లు కొనకపోవడం వల్లే ఆరుగాలం పండించిన పంట తడిసి ముద్దయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ధికారంలో ఉన్న కాంగ్రెస్, బీజేపీ ప్రభుత్వాలు తమ బాధ్యతలను విస్మరించి రైతులను మోసపుచ్చుతూ నాటకాలు ఆడుతున్నాయి. వడ్లు, మక్కలు, సన్ ఫ్లవర్, శనగలు, జొన్నలు కొనమంటే

(మిగతా 2వ పేజీలో)



## కమర్షియల్ రియల్ఎస్టేట్‌లో కింగ్


# మన భాగ్యనగరం

హైదరాబాద్, మే 27, (వాయిస్ టుడే )

ప్రపంచవ్యాప్తంగా ఇబ్బందికరమైన వాతావరణం ఉంది. కార్పొరేట్ కంపెనీలు పెట్టుబడులు పెట్టేందుకు వెనకాడుతున్నాయి. ఉన్న ఉద్యోగులను సైతం తొలగిస్తున్నాయి. సాధ్యమైనంతవరకు మెరుగైన టెక్నాలజీతో.. తక్కువ మ్యాన్ పవర్ తో పనులు చేయించుకుంటున్నాయి. దీంతో కంపెనీల పెట్టుబడులు చాలా వరకు తగ్గిపోయాయి. కార్పొరేట్ ఆఫీస్ లీజు కూడా నేల చూపులు చూస్తోంది. ఇలాంటి సమయంలో ప్రపంచానికి ఆదర్శంగా నిలుస్తోంది హైదరాబాద్.కమర్షియల్ రియల్ ఎస్టేట్లో హైదరాబాద్ కింగ్ లాగా దూసుకుపోతోంది. ముఖ్యంగా గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్లు హైదరాబాద్ నగరంలో విస్తృతంగా ఏర్పాటు అవుతున్న నేపథ్యంలో కార్యాలయాల స్థలాల లీజింగ్ విపరీతంగా పెరిగింది. ముఖ్యంగా లక్ష నుంచి పదిలక్షల విస్తీర్ణం వరకు విస్తీర్ణం ఉన్న కార్యాలయాలలో ఆయా సంస్థలు తమ పనులు మొదలుపెడుతున్నాయి. భారీ ధరకు ఒప్పందాలు చేసుకుంటున్నాయి. ప్రస్తుత ఏడాది తొలి త్రైమాసికంలో హైదరాబాద్ నగరంలో 69% అభివృద్ధి నమోదయింది. గతంలో ఇది 40 శాతం వరకు ఉండేది. గత ఏడాది ఇదే సమయానికి 26 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణానికి లీజింగ్ జరిగింది.ఈ సంవత్సరం ఈ సమయానికి 44 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణానికి అది పెరిగింది. అదే కాదు గడిచిన మూడు నెలల్లో ఏకంగా 59 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో

(మిగతా 2వ పేజీలో)

# పాలమూరుకు తగ్గనున్న నీటి కష్టాలు



### బ్రిడ్జి నిర్మాణానికి రెండు రాష్ట్రాలు అంగీకారం

మహబూబ్ నగర్, మే 27, (వాయిస్ టుడే ) : తెలంగాణ, కర్ణాటక అంతరాష్ట్ర సరిహద్దుల్లో కృష్ణానదిపై ఒక కొత్త బ్యారేజీతో పాటు వంతెనను నిర్మించేందుకు రెండు రాష్ట్రాల మధ్య కీలక చర్చలు ప్రారంభమయ్యాయి. ఉన్నత స్థాయి భేటీలో కర్ణాటక ప్రభుత్వం ఈ ప్రతిపాదనను తీసుకురాగా.. తెలంగాణ ప్రభుత్వం కూడా దీనిపై సానుకూలత వ్యక్తం చేస్తూ పరిశీలిస్తోంది. నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం కృష్ణా మండల పరిధిలోని కొల్పూరు గ్రామానికి, కర్ణాటకలోని రాయచూరు జిల్లా కోర్తుండా గ్రామానికి మధ్యలో

(మిగతా 2వ పేజీలో)




# స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు ఇచ్చింది అన్న ఎన్టీఆర్: లోకేశ్

## ::: కార్యకర్తలు వెనుకడుగు వద్దు

తెలుగుదేశంలో కార్యకర్తే అధినేత అని లోకేశ్ అన్నారు.. 2019 నుంచి 2024 వరకు పసుపు సైన్యం చేసిన పోరాటం ఒక చరిత్ర. మనం కొట్టిన దెబ్బకి వై నాట్ 175 కాస్తా టీమ్ 11 అయిందని ఎద్దేవా చేశారు. ఒకే రాష్ట్రం – ఒకే రాజధాని – అభివృద్ధి వికేంద్రీకరణ మన విధానమని చెప్పారు. దేశవ్యాప్తంగా వచ్చే పెట్టుబడుల్లో ఈరోజు 25 శాతం ఆంధ్రప్రదేశ్ కు వస్తున్నాయని తెలిపారు. గూగుల్, ఆర్సెలర్ మిట్టల్, ఫైటర్ జెట్ ప్రాజెక్టులు ఏపీకి క్యూకడుతున్నాయని చెప్పారు. "గొడ్డలి పార్టీ అంటే సైకోకి కోపం వచ్చింది అంట. మాది గూగుల్ -- మీది గొడ్డలి. మాది ఫైటర్ జెట్స్ – మీది ఫ్యాక్షన్. మాది కియా -- మీది కిడ్నాప్. బాబాయిని చంపింది గొడ్డలితో కాదా? తల్లిని ఇంటి నుండి బయటకు గెంటింది నిజం కాదా? చెల్లికి అన్యాయం చేసి ఆస్తులు కొట్టేసింది నిజం కాదా? అందుకే గొడ్డలి పార్టీ అంటున్నాం" అని చెప్పారు."నిజం గడప దాటే లోగాని అబద్ధం ప్రపంచం చుట్టి వస్తుంది. బాబాయిని చంపి కత్తి బాబుగారి చేతిలో పెట్టారు. వైసీపీ ఫేక్ ప్రొపగాండాను గట్టిగా తిప్పికొట్టాలి. ఇప్పుడు రోజుకో కుట్రతో వస్తున్నారు. సైకో... నీది టెన్త్ క్లాస్ పేపర్ కొట్టేసిన హిస్టరీ ... నాది స్టాన్‌ఫోర్డ్ హిస్టరీ. టీచర్లను లిక్కర్ షాప్ ముందు నిలబెట్టిన హిస్టరీ నీది... టీచర్లను ట్రైనింగ్ కోసం సింగపూర్ పంపిన హిస్టరీ నాది. 5 సంవత్సరాల్లో ఒక్క టీచర్ పోస్టు భర్తీ చేయని హిస్టరీ నీది ... 16,347 టీచర్ పోస్టులు ఒక్కసారిగా భర్తీ చేసిన హిస్టరీ నాది. జాబ్ క్యాలెండర్ అని సాక్షి క్యాలెండర్ చేతిలో పెట్టిన హిస్టరీ నీది ... 10,060 పోస్టులతో జాబ్ క్యాలెండర్ విడుదల చేసిన హిస్టరీ నాది" అని జగన్ ను ఉద్దేశించి లోకేశ్ ఎద్దేవా చేశారు.ఇక నుంచి మనం గేర్ మార్చాలని, మిషన్ మోడ్‌లో పనిచేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ప్రతి ఎన్నికలోనూ మనమే గెలవాలి, అదే మన గోల్ అని చెప్పారు. "ప్రజల్లోకి వెళదాం. త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు వస్తాయి. అహంకారం వద్దు. అహంకారం చూపిన వారికి 151 కాస్తా 11 అవడం చూశాం. ప్రజలకు సేవ చేయడం మన ధ్యేయం. మనం అనుకున్నది సాధించాలంటే ప్రభుత్వ కొనసాగింపు ముఖ్యం. ఒకే ప్రభుత్వం ఉండటం వల్లే గుజరాత్, ఒడిశా రాష్ట్రాలు అభివృద్ధి సాధించాయి. డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ సర్కార్ మన బలం. మనకు నమో ఉన్నారు. నమో అంటే నాయుడు-మోదీ. వీరిద్దరితో కలిసి పవనన్న కాంబోతో పోలవరం, విశాఖ రైల్వే జోన్, విశాఖ ఉక్కు, అమరావతి, కర్నూల్ హైకోర్టు బెంచ్ సాధించాం" అని లోకేష్ పేర్కొన్నారు.

పలు జిల్లాలకు

# వర్ష సూచన

ధాన్యం కొనుగోలు కేంద్రాలలో

అదనపు ఏర్పాట్లకు సీఎం రేవంత్ ఆదేశం



హైదరాబాద్ : వాతావరణ శాఖ పలు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసిన నేపథ్యంలో వర్షాలపై ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి అధికారులను అప్రమత్తం చేశారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అదనపు ఏర్పాట్లు చేయాలని ఆదేశాలు జారీ చేశారు.. ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. కల్లాల్లోని ధాన్యం తడవకుండా అవసరమైన టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని సూచించారు.. ఇప్పటికే కొనుగోళ్లు పూర్తైన కేంద్రాల నుంచి టార్పాలిన్లను తరలించాలని అన్నారు.. బలమైన ఈదురుగాలులు వీస్తాయన్న వాతావరణ కేంద్రం హెచ్చరికల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సీఎం సూచించారు....



## కేరళలో ఈడీ భారీ చర్యలు, మాజీ ముఖ్యమంత్రి కుమార్తెపై దర్యాప్తు సెగ

కేరళలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ బుధవారం భారీ చర్యలు చేపట్టి, కొచ్చిన్ మినరల్స్ అండ్ రూటైల్ లిమిటెడ్ కేసులో 10 ప్రాంతాల్లో దాడులు నిర్వహించింది. ఆర్థిక అవకతవకలు, నకిలీ ఖర్చుల పేరుతో డబ్బులు పంచారనే ఆరోపణలపై ఈ చర్యలు చేపడుతున్నారు. సమాచారం ప్రకారం, CMRL నుంచి కోట్ల రూపాయలు వేర్వేరు వ్యక్తులు, సంస్థలకు "ఖర్చు" పేరుతో ఇచ్చారని, అయితే చాలా చెల్లింపులు అనుమానాస్పదంగా, నకిలీవిగా ఉన్నాయని దర్యాప్తు సంస్థ ఆరోపిస్తోంది. కంపెనీ డబ్బు ఎవరెవరికి చేరింది, దాన్ని ఎలా ఉపయోగించారో తెలుసుకునేందుకు ఈడీ ప్రయత్నిస్తోంది. ఈ కేసులో కేరళ మాజీ ముఖ్యమంత్రి పినరయి విజయన్ కుటుంబం పేరు కూడా బయటకు వచ్చింది. దర్యాప్తు పరిధిలో ఆయన కుమార్తె వీణా విజయన్ కూడా ఉన్నట్టు తెలుస్తోంది. ఆమెకు కూడా జవీ=ూ నుంచి చెల్లింపులు జరిగాయని ఆరోపణలు ఉన్నాయి. అయితే, కుటుంబం గతంలోనే ఈ ఆరోపణలను ఖండించింది. ఈడీ బృందం తనిఖీలు చేసిన ప్రాంతాల నుంచి పలు పత్రాలు, డిజిటల్ రికార్డులు, ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన కాగితాలు సేకరించింది. డబ్బుల లావాదేవీల పూర్తి వివరాలు బయటకు తీసేందుకు ఏజెన్సీ ఇప్పుడు ఆ పత్రాలను పరిశీలిస్తోంది.

వాయిస్ ఆఫ్ ప్రజలు

గురువారం, మే 28, 2026

# మైత్రీవనం చౌరస్తాలో ఎన్టీఆర్ విగ్రహం.. నేడు ఆవిష్కరించనున్న సీఎం రేవంత్

**అమీర్‌పేట మైత్రీవనం చౌరస్తాలో ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటు**

**జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల హామీని నెరవేరుస్తున్న సీఎం**

**ఎమ్మెల్యే నవీన్ యాదవ్ ఆధ్వర్యంలో 23 అడుగుల విగ్రహం నిర్మాణం**

**నేటి మధ్యాహ్నం నుంచి రాత్రి వరకు భారీ ట్రాఫిక్ ఆంక్షలు**



తెలుగు ప్రజల ఆరాధ్య నటుడు, టీడీపీ వ్యవస్థాపకుడు నందమూరి తారకరామారావు భారీ కాంస్య విగ్రహం హైదరాబాద్ నగర నడిబొడ్డున కొలువుదీరింది. అమీర్‌పేటలోని మైత్రివనం చౌరస్తాలో ఏర్పాటు చేసిన 23 అడుగుల ఎన్టీఆర్ విగ్రహాన్ని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి నేడు (గురువారం) ఆవిష్కరించనున్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీకి కట్టుబడి సీఎం ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. స్థానిక ఎమ్మెల్యే నవీన్ యాదవ్ ఈ విగ్రహ ఏర్పాటులో ప్రత్యేక చొరవ తీసుకున్నారు. ఎన్టీఆర్ అభిమానుల చిరకాల వాంఛను నెరవేరుస్తూ ఆయన ఈ విగ్రహాన్ని ప్రత్యేకంగా తయారు చేయించారు. ఆంధ్రప్రదేశ్ శిల్పి డి.రాజ్‌కుమార్ ఉడయార్ రెండు నెలల పాటు శ్రమించి ఈ కాంస్య విగ్రహానికి రూపమిచ్చారు. విగ్రహావిష్కరణ కార్యక్రమ ఏర్పాట్లను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎమ్మెల్యే నవీన్ యాదవ్ స్వయంగా పర్యవేక్షించారు.

**మైత్రీవనం పరిసరాల్లో ట్రాఫిక్ మళ్లింపు**

విగ్రహావిష్కరణ సభ నేపథ్యంలో మైత్రివనం చుట్టుపక్కల ప్రాంతాల్లో నేటి మధ్యాహ్నం 2 గంటల నుంచి రాత్రి 11 గంటల వరకు ట్రాఫిక్ ఆంక్షలు విధిస్తున్నట్లు నగర ట్రాఫిక్ జాయింట్ సీపీ జోయల్ డేవిస్ ఒక ప్రకటనలో తెలిపారు. అమీర్‌పేట, సత్యం థియేటర్, ఎస్ఆర్ నగర్ నుంచి జూబ్లీ చెక్‌పోస్ట్ వైపు వెళ్లే వాహనాలను వెంగళరావునగర్, కల్యాణ్‌నగర్ మీదుగా మళ్లిస్తారు. సత్యం థియేటర్ నుంచి జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్‌కు వెళ్లాలనుకునే వారు పంజాగుట్ట మీదుగా ప్రయాణించాలి. యూసుఫ్‌గూడ నుంచి మైత్రివనం వైపు వచ్చే వాహనాలను కృష్ణకాంత్ పార్క్ వైపు, యూసుఫ్‌గూడ బస్తీ నుంచి వచ్చేవారిని వెంగళరావునగర్ వైపు మళ్లిస్తారు. ప్రయాణికులు ఈ మార్పులను గమనించి, ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవాలని పోలీసులు సూచించారు.

# గాంధీభవన్‌లో కాంగ్రెస్ నేతల బాహాబాహీ.. కిందపడిన ఫిరోజ్‌ఖాన్

**ప్రోటోకాల్ విషయంలో ఫిరోజ్ ఖాన్, ఉస్మాన్ అల్ హజ్రీ మధ్య ఘర్షణ**

**అజారుద్దీన్ పక్కన కూర్చునే అంశంలో వివాదం**

**అడ్డుకునేందుకు ప్రయత్నించిన వీహెచ్‌ను నెట్టివేసే యత్నం**

**ఇది తమ ఫ్యామిలీ విషయమన్న ఫిరోజ్ ఖాన్**



కాంగ్రెస్ పార్టీ సమీక్ష సమావేశం రసాభాసగా మారింది. మంత్రులు పొన్నం ప్రభాకర్, అజారుద్దీన్ ముందే నేతలు ఫిరోజ్ ఖాన్, ఉస్మాన్ అల్ హజ్రీ ఘర్షణపడ్డారు. ఉస్మాన్ నెట్టివేయడంతో ఫిరోజ్ ఖాన్ కిందపడ్డారు. ప్రోటోకాల్ విషయంలో వీరి మధ్య గొడవ జరిగింది. అజారుద్దీన్ పక్కన కూర్చునే అంశంలో వివాదం చెలరేగింది. ఈ క్రమంలో ఇరువురి మధ్య ఘర్షణ జరిగింది. ఇద్దరి మధ్య ఘర్షణను అడ్డుకునేందుకు సీనియర్ నేత వి. హనుమంతరావు అడ్డుకునేందుకు ప్రయత్నించారు. ఆయనను కూడా నెట్టివేసేలా వారి తీరు ఉండటంతో మిగిలిన వారు అడ్డుకున్నారు. ఈ పరిణామంతో అజారుద్దీన్ అక్కడి నుంచి వెళ్లిపోయారు. సమావేశం ముగిసినట్లు పొన్నం ప్రభాకర్ ప్రకటించారు. కుర్చీ విషయంలో చిన్న మిస్ అండర్‌స్టాండింగ్ వల్ల గొడవ జరిగిందని ఫిరోజ్ ఖాన్ తెలిపారు. మంత్రి పక్కన కూర్చోవాలని అందరూ అనుకున్నారని పేర్కొన్నారు. ఉస్మాన్ తనకు పెద్దన్నలాంటివాడని పేర్కొన్నారు. ఇది తమ కుటుంబ విషయమని స్పష్టం చేశారు.

# అరణ్య ఫామ్‌హౌస్‌కు బండి భగీరథ్‌ను తీసుకువెళ్లి సీన్ రీకన్‌స్ట్రక్షన్

**బాధితురాలు, ఆమె తల్లి స్టేట్‌మెంట్ ఆధారంగా పోలీసుల దర్యాప్తు**

**మొయినాబాద్ మండలంలోని ఫామ్‌హౌస్‌లో సీన్ రీకన్‌స్ట్రక్షన్**

**మూడు రోజుల పోలీసు కస్టడీకి కోర్టు అనుమతి**



పోక్సో కేసులో నిందితుడు బండి భగీరథ్‌ను పేట్‌బషీరాబాద్ పోలీసులు కస్టడీకి తీసుకుని మొయినాబాద్ మండలంలోని అరణ్య ఫామ్‌హౌస్‌కు తీసుకువెళ్లి సీన్ రీకన్‌స్ట్రక్షన్ చేశారు. ఇప్పటికే పోలీసులు బండి భగీరథ్ నలుగురు స్నేహితులను ప్రశ్నించారు. బాధితురాలు, ఆమె తల్లి స్టేట్‌మెంట్ ఆధారంగా దర్యాప్తు చేస్తున్నారు. అరణ్య ఫామ్‌హౌస్‌లో తన కుమార్తెపై అఘాయిత్యం జరిగిందని బాధితురాలి తల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. తన కుమార్తెను ఒత్తిడి చేసి మద్యం తాగించి, అనంతరం అనుచితంగా ప్రవర్తించినట్టు ఆమె తన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో పోలీసులు బండి భగీరథ్‌ను కస్టడీకి తీసుకువెళ్లి, సీన్ రీకన్‌స్ట్రక్షన్ చేశారు. ఈ నెల 16వ తేదీన అరెస్టైన బండి భగీరథ్ ప్రస్తుతం చర్లపల్లి జైల్లో రిమాండ్ ఖైదీగా ఉన్నాడు. మల్కాజ్‌గిరి కోర్టు మూడు రోజుల కస్టడీకి అనుమతించిన నేపథ్యంలో పోలీసులు ఈరోజు ఉదయం చర్లపల్లి కేంద్ర కారాగారానికి చేరుకుని, అతడిని కస్టడీకి తీసుకున్నారు.

# హైదరాబాద్‌లో హైడ్రా భారీ ఆపరేషన్

## ఒక్కరోజులోనే రూ.4,117 కోట్ల విలువైన భూములకు విముక్తి

కోకాపేట, ఖానామెట్ ప్రాంతాల్లోని చెరువు కబ్జాలను అడ్డుకున్న హైడ్రా

ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థలు చేపట్టిన అక్రమ నిర్మాణాల బట్టబయలు

ఒక్క కోకాపేటలోనే రూ.3,000 కోట్లకు పైగా విలువైన భూములకు విముక్తి

కబ్జాకు గురైన చెరువులను, రోడ్డు స్థలాలను స్వాధీనం చేసుకుని కంచె ఏర్పాటు

హైదరాబాద్ మహానగరంలో అత్యంత ఖరీదైన ఐటీ కారిడార్, కోకాపేట పరిసరాల్లో ప్రభుత్వ భూములు, చెరువులను కబ్జా చేస్తున్న రియల్ ఎస్టేట్ మాఫియాపై 'హైడ్రా' ఉక్కుపాదం మోపింది. మార్కెట్‌లో ఎకరం రూ.150 కోట్లకు పైగా పలికే ఈ ప్రాంతాల్లో బడా రియల్టర్లు పక్కా ప్రణాళికతో సాగిస్తున్న భూదందాకు అడ్డుకట్ట వేసింది. నిన్న నగరం నలువైపులా ఏకకాలంలో భారీ ఆపరేషన్ నిర్వహించి, సుమారు రూ.4,117 కోట్ల విలువైన ప్రభుత్వ, చెరువు శిఖం భూములను స్వాధీనం చేసుకుంది. ఆక్రమణలను తొలగించి, ఆ భూముల చుట్టూ రక్షణ కంచెలను ఏర్పాటు చేసింది. ఈ ఆపరేషన్‌లో భాగంగా కోకాపేటలో ప్రముఖ స్థిరాస్తి సంస్థలు సాగిస్తున్న అక్రమాలు వెలుగులోకి వచ్చాయి. కొత్తచెరువు పూర్తిస్థాయి నీటిమట్టం (ఎఫ్‌టీఎల్) పరిధిలోని 1.09 ఎకరాల భూమిని ఓ ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ ఆక్రమించుకుంది. 'గోల్డ్‌ఫిష్ కాలనీ' పేరుతో అక్కడ విల్లాలను నిర్మించడమే కాకుండా మిగిలిన చెరువు భాగాన్ని మట్టితో పూడ్చివేసి నివాసితుల కోసం లగ్జరీ గార్డెన్లు, బాస్కెట్‌బాల్, వాలీబాల్ కోర్టులు నిర్మించింది. స్థానికులు ప్రజావాణిలో చేసిన ఫిర్యాదుల ఆధారంగా దర్యాప్తు చేపట్టిన హైడ్రా అధికారులు, అది చెరువు భూమి అని నిర్ధారించుకుని అక్రమ కట్టడాలను కూల్చివేశారు. ఇదే ప్రాంతంలోని పెద్దచెరువు పరిధిలో బహుళ అంతస్తుల భవనాల కోసం ఆక్రమించిన సుమారు 22 ఎకరాల స్థలాన్ని కూడా అధికారులు కాపాడారు. ఒక్క కోకాపేటలోనే స్వాధీనం చేసుకున్న భూముల విలువ రూ.3,000 కోట్లకు పైగా ఉంటుందని అంచనా.

**మ్యాప్ నుంచే చెరువును మాయం చేసే కుట్ర భగ్నం**

మరోవైపు శేరిలింగంపల్లి మండలం ఖానామెట్‌లోని ఈదులకుంట చెరువును ఏకంగా మ్యాప్ నుంచే తొలగించేందుకు జరిగిన భారీ కుట్రను హైడ్రా భగ్నం చేసింది. తమ్మిడికుంట చెరువు నిండినప్పుడు వచ్చే వరద నీటి కాలువను కబ్జాదారులు దారి మళ్లించి, చెరువు ఎండిపోయేలా చేశారు. ఆ తర్వాత ఆ స్థలంలో భారీ ఆకాశహర్మ్యాలు నిర్మించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు. దీనిపై నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్‌లో కేసు కూడా విచారణలో ఉంది.



హైడ్రా అధికారులు శాటిలైట్ చిత్రాలు, పాత ఎఫ్‌టీఎల్ రికార్డుల ఆధారంగా 6.50 ఎకరాల చెరువు స్థలాన్ని గుర్తించి, స్వాధీనం చేసుకున్నారు. దీని మార్కెట్ విలువ రూ.600 కోట్లు. దీనికి ఆనుకుని ఉన్న రూ.500 కోట్ల విలువైన 5.16 ఎకరాల ప్రభుత్వ భూమిని కూడా అధికారులు కాపాడారు.

**రోడ్డు స్థలాన్నీ వదలని కబ్జాదారు**

భరత్‌నగర్-హఫీజ్‌పేట్ మార్గంలోనూ మరో కబ్జా వెలుగు చూసింది. రోడ్డు విస్తరణ కోసం జీహెచ్ఎంసీ భూసేకరణ చేసి, పరిహారం చెల్లించినప్పటికీ.. ఓ భూయజమాని 1700 గజాల స్థలాన్ని అప్పగించకుండా దానిపై కార్యాలయం, గోశాల నిర్మించాడు. దీనివల్ల ట్రాఫిక్ సమస్యలు తలెత్తడంతో ఫిర్యాదులు అందాయి. స్పందించిన హైడ్రా అధికారులు ఆ అక్రమ నిర్మాణాలను కూల్చివేసి రూ.17 కోట్ల విలువైన స్థలాన్ని రోడ్డు విస్తరణకు అప్పగించారు. ఈ మెగా ఆపరేషన్‌తో భూకబ్జాదారులకు ప్రభుత్వం స్పష్టమైన హెచ్చరికలు పంపినట్లయింది.

# పాలమూరుకు తగ్గనున్న నీటి కష్టాలు

ఈ బ్యారేజీని నిర్మించాలని ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. జూరాల జలాశయానికి ఎగువన, కర్ణాటకలోని గుర్జాపూర్, గూగల్ చిన్న బ్యారేజీలకు దిగువన ఈ కొత్త ప్రాజెక్టు రానుంది.సుమారు రెండు టీఎంసీల నీటి నిల్వ సామర్థ్యంతో ఈ బ్యారేజీని నిర్మిస్తే.. తెలంగాణలోని మక్తల్ నియోజకవర్గ పరిధిలోని అనేక గ్రామాలకు తాగు, సాగునీటి అవసరాలు పూర్తిగా తీరనున్నాయి. నీటి లభ్యతతో పాటు ఈ బ్యారేజీపై వంతెనను కూడా నిర్మించడం వల్ల ప్రస్తుతం రాయచూరు సమీపంలోని శక్తినగర్, కృష్ణా మండలం మధ్య ఉన్న పాత వంతెనపై ట్రాఫిక్ ఒత్తిడి గణనీయంగా తగ్గుతుందని అధికారులు భావిస్తున్నారు. ఈ ప్రాజెక్టుతో పాటు భీమా నదిపైనా మరో చిన్న బ్యారేజీ, వంతెన నిర్మించాలనే ప్రతిపాదనను తెలంగాణ ప్రభుత్వం తెరపైకి తెచ్చింది. సోమవారం నాటి సమావేశంలో తెలంగాణ మంత్రి వాకిటి శ్రీహరి ఈ కొత్త ప్రతిపాదనను కర్ణాటక ప్రతినిధుల ముందుకు తీసుకెళ్లారు.నారాయణపేట జిల్లాలోని తంగడిగి, కర్ణాటకలోని సుగూరు గ్రామాల మధ్య భీమానదిపై 0.25 టీఎంసీల సామర్థ్యంతో దీనిని నిర్మించాలని కోరారు. ఈ చిన్న బ్యారేజీ నిర్మాణం వల్ల ఇరు రాష్ట్రాల సరిహద్దు రైతులకు, ప్రజలకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని అంచనా వేస్తున్నారు. కృష్ణానదిపై ప్రతిపాదించిన ప్రధాన బ్యారేజీని రెండు రాష్ట్రాలు సంయుక్తంగా నిర్మించి వ్యయాన్ని సమానంగా పంచుకోవడం ద్వారా ఉమ్మడిగా ప్రయోజనం పొందవచ్చనే కోణంలో చర్చలు జరుగుతున్నాయి. ఈ అంతరాష్ట్ర ప్రాజెక్టు నిర్మాణ అంచనా వ్యయం దాదాపు రూ.500 కోట్ల వరకు ఉండవచ్చని నీటిపారుదల రంగ నిపుణులు ప్రాథమికంగా లెక్కగట్టారు.కృష్ణానదిపై ప్రతిపాదించిన బ్యారేజీకి సంబంధించి హైడ్రాలజీ, ముంపు ప్రాంతాలు, సాంకేతికాంశాలను క్షుణ్ణంగా ఖరారు చేసేందుకు ఇరు రాష్ట్రాల నీటిపారుదలశాఖల ఇంజినీర్లతో ఒక సంయుక్త కమిటీని ఏర్పాటు చేయాలని సోమవారం నాటి సమావేశంలో నిర్ణయించారు. ఈ ఉమ్మడి కమిటీ క్షేత్రస్థాయిలో పర్యటించి, ప్రాజెక్టు సాధ్యాసాధ్యాలపై సమగ్ర నివేదికను సిద్ధం చేయనుంది. ఆ నివేదిక అందిన తర్వాత రెండు రాష్ట్రాల మంత్రులు, ఉన్నతాధికారులు మరోమారు సమావేశమై తుది నిర్ణయం తీసుకోనున్నారు

# కర్ణాటకలో నాయకత్వ మార్పు దిశగా వేగంగా అడుగులు

అవకాశం ఉంది. సిద్ధరామయ్య తన అధికారిక నివాసం 'కావేరి'లో గురువారం ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్, ఇతర మంత్రివర్గ సహచరులతో అల్పాహార సమావేశం నిర్వహించనున్నారు. మాజీ ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ వర్ధంతి సందర్భంగా బెంగళూరులోని విధాన సౌధలో ఆయనకు సీఎం నివాళులు అర్పించారు. తర్వాత సీఎం మార్పునకు సంబంధించి అడిగిన ప్రశ్నలపై గురువారమే మాట్లాడతానని సిద్ధరామయ్యచెప్పారు

**విడివిడిగా కలిసిన నేతలు**

దిల్లీలో మంగళవారం పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, రాహుల్ గాంధీ, ఇతర కాంగ్రెస్ నేతలు సిద్ధరామయ్య, శివకుమార్‌లతో విడివిడిగా సమావేశయ్యారు. వారితో సుదీర్ఘ చర్చలు జరిపారు. ఈ సందర్భంగా పదవి నుంచి తప్పుకోవాలని సిద్ధరామయ్యను అధిష్టానం కోరినట్లు సమాచారం. సిద్ధరామయ్యకు రాజ్యసభ స్థానం, కేంద్ర స్థాయిలో కీలక పాత్ర ఇవ్వజూపినట్లు వచ్చాయి. అయితే రాజ్యసభ ఎన్నికలు, కర్ణాటక శాసనమండలి ఎన్నికల గురించే చర్చించినట్లు సమావేశం తర్వాత కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ చెప్పారు. నాయకత్వ మార్పు గురించి కాదని చెప్పారు.

**చెరోసగం రోజులు పాలిద్దాం!**

గతేడాది కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం రెండున్నరేళ్ల పదవీ కాలం పూర్తి చేసుకున్నప్పటి నుంచి నాయకత్వ మార్పుపై ఊహాగానాలు మొదలయ్యాయి. గత 18 నెలలుగా డీకే శివకుమార్ అనుచరులు ఆయన ముఖ్యమంత్రి బాధ్యతలు చేపడతారని చెబుతున్నారు. ఇదేసమయంలో కొందరు కాంగ్రెస్ కార్యకర్తలు సీనియర్ కాంగ్రెస్ నేత జి. పరమేశ్వరకు సీఎంగా అవకాశం ఇవ్వాలని కోరుతున్నారు. కాంగ్రెస్ కర్ణాటక వ్యవహారాల బాధ్యుడు రణదీప్ సూర్జేవాలా బెంగళూరులో కాంగ్రెస్ నాయకులతో సమావేశమై నాయకత్వ మార్పుపై స్పష్టత ఇచ్చే అవకాశముందని సమాచారం.

# ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే కల్లాల్లో తడిసి ముద్దయిన వడ్లు



కాంగ్రెస్ నాయకులు కేంద్రం మీద నెపం నెడుతున్నారు. మరోవైపు కేంద్రంలో అధికారంలో ఉండి కూడా బీజేపీ వాళ్లు వడ్లు కొనాలని ఇక్కడ ధర్నాలు చేస్తున్నారు. డీజిల్, పెట్రోల్ ధరలు పెరిగాయని ఇక్కడ అధికారంలో ఉన్న కాంగ్రెస్ వాళ్లు రోడ్డెక్కుతున్నారు. కేంద్ర ప్రభుత్వం ఎఫ్ సీఐ లెవీ కోటాను,ఎరువుల కోటాను రాష్ట్రానికి సకాలంలో ఇవ్వకుండా బీజేపీ మోసం చేస్తుంటే, రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కార్ రైతులను గాలికి వదిలేసి ఇద్దరూ కలిసి ప్రజలను ఇబ్బందుల పాలు చేస్తున్నారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఎరువులకు, వడ్ల కొనుగోళ్లకు ఏనాడూ ఇబ్బంది రాలేదు. ఆనాడు కేసీఆర్ కాళేశ్వరం జలాలతో బంగారం లాంటి పంటలు పండిస్తే.. కొనేవాడు లేక ఆ పంట అమ్ముకోవడం రైతులకు కష్టమైపోయింది. సాధారణంగా రోహిణీ కార్తె నాటికి వడ్ల కొనుగోళ్లు పూర్తవుతాయి. కానీ ఈ ప్రభుత్వం ఆన్ లైన్ ట్యాగింగ్, కొత్త రూల్స్ పేరుతో నెల రోజులు కాలయాపన చేయడం వల్లే నేడు ఈ దుస్థితి దాపరించింది. ప్రభుత్వానికి రైతులు ముఖ్యమా ఇసుక మీద వచ్చే ఆదాయం ముఖ్యమా తేల్చుకోవాలి.

# కమర్షియల్ రియల్‌ఎస్టేట్‌లో కింగ్ మన భాగ్యనగరం

కార్యాలయాల లావాదేవీలు జరిగాయి. ఇందులో భారీ కార్యాలయాల స్థలాల వాటా 75% గా ఉంది. ఇందులో 50 వేల చదరపు అడుగుల విస్తీర్ణం ఉన్న కార్యాలయాల వాటా 8 శాతం ఉంది. ఐదు లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఈ కంపెనీలు తమ కార్యాలయాలను ఏర్పాటు చేశాయి. మిడిల్ రేంజ్ లో కార్యాలయాల స్థలాలు 50వేల నుంచి లక్ష చదరపు అడుగుల విస్తీర్ణంలో ఏర్పాటు చేశాయి. వీటి వాటా ఏకంగా 17 శాతం ఉంది. ఇక 10 లక్షల చదరపు అడుగుల లీజింగ్ భాగంలో కూడా ఒప్పందం కుదిరింది. దీని వాటా కూడా రెండు నుంచి మూడు శాతం వరకు ఉండే అవకాశం ఉంది.ఇటీవల ఉబర్ కంపెనీ గ్లోబల్ క్యాబబులిటీ సెంటర్ విస్తరణ కోసం హైదరాబాద్ ఐటి కారిడార్ పరిధిలోని మీనాక్షి ఎకో పార్కులో ఏకంగా 9.1 లక్షల చదరపు అడుగుల కార్యాలయాన్ని ఏర్పాటు చేసింది. జనవరిలో వీరుని లీజుకు తీసుకుంది. దాదాపు మొత్తం 10 అంతస్తులో ఈ సంస్థ కార్యాలయాన్ని నిర్వహిస్తోంది. ప్రతి నెల దీనికి 5.86 కోట్ల అద్దె చెల్లిస్తోంది. చదరపు అడుగుకు 65 రూపాయల అద్దె చెల్లిస్తున్నట్టు సమాచారం. ప్రతి మూడు సంవత్సరాలకు 15% పెరుగుతుంది. పది సంవత్సరాలపాటు లీజు ఒప్పందం ఉంటుంది. మొత్తంగా 10 సంవత్సరాల వరకు చెల్లించే ఏకంగా 839 కోట్ల వరకు ఉంటుంది..హైదరాబాద్ నగరంలో ఇటీవల కాలంలో జరిగిన అతిపెద్ద లీజింగ్ ఒప్పందంలో ఇది ఒకటి. హైదరాబాద్ నగరంలో స్థలాలు విస్తీర్ణంగా ఉండడం.. ఎటువంటి ఇబ్బందులు లేకుండా కార్యకలాపాలు సాగించే అవకాశం ఉండడం.. ఐటీ రంగం.. ఫార్మా రంగం అద్భుతంగా ఉండడంతో ఫైనాన్స్.. మొబిలిటీ వంటి రంగాలలో దిగ్గజాలుగా ఉన్న సంస్థలు హైదరాబాద్ నగరం వైపు దృష్టిసారిస్తున్నాయి. బెంగళూరు, ముంబై, చెన్నై వంటి నగరాలతో పోలిస్తే హైదరాబాదులో అద్దె తక్కువగా ఉంది. అందువల్లే కంపెనీలు ఇక్కడికి వస్తున్నాయి.

# ముస్లిం సమాజానికి ఎంపీ వద్దిరాజు బక్రీద్ శుభాకాంక్షలు

హైదరాబాద్, మే 28 (వాయిస్ టుడే): బక్రీద్ పండుగ (ఈద్–ఉల్–అధా) సందర్భంగా బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ముస్లిం సమాజానికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా ముస్లిం సమాజం జరుపుకునే ప్రధాన పండుగల్లో ఒకటైన బక్రీద్ త్యాగానికి, భక్తి విశ్వాసాలకు ప్రతీక అని ఆయన పేర్కొన్నారు. మహ్మద్ ప్రవక్త, ఇస్లాం బోధించిన మానవత్వం, ప్రేమ, శాంతి, సమానత్వం, దయ, కరుణ, క్షమాగుణాలు ప్రపంచ మానవాళికి ఎప్పటికీ ఆచరణీయమని ఎంపీ రవిచంద్ర అన్నారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు అన్ని ధర్మాలను సమదృష్టితో గౌరవించారని చెప్పారు. మాజీ ఉప ముఖ్యమంత్రి మహమూద్ అలీకి హోంశాఖ బాధ్యతలు అప్పగించి గౌరవం ఇచ్చారని, బీఆర్ఎస్ పాలనలో మైనారిటీల సంక్షేమానికి పలు పథకాలు విజయవంతంగా అమలు చేశారని తెలిపారు. షాదీ ముబారక్ పథకం ద్వారా పేదింటి ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక సాయం అందించడమే కాకుండా, ప్రత్యేక గురుకులాల ద్వారా నాణ్యమైన విద్యను అందుబాటులోకి తెచ్చారని పేర్కొన్నారు.

అలాగే నాంపల్లిలోని "అనీస్–ఉల్–గుర్బా" భవన నిర్మాణానికి నిధులు విడుదల చేయడం, విదేశీ విద్య కోసం "చీఫ్ మినిస్టర్ ఓవర్సీస్ స్కాలర్ షిప్" ద్వారా సహాయం అందించడం, నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించడం వంటి కార్యక్రమాలను ఈ సందర్భంగా గుర్తు చేశారు. రంజాన్ మాసంలో ప్రార్థనా స్థలాల మరమ్మతులు, పేదలకు దుస్తుల పంపిణీ, ఇమాంలు మరియు మోజన్లకు గౌరవ వేతనాలు అందించడాన్ని కూడా ఆయన ప్రస్తావించారు. ఎల్బీ స్టేడియంలో అధికారిక ఇఫ్తార్ విందులు నిర్వహించడం ద్వారా గంగా–జమున తహజీబ్ సంస్కృతిని బలోపేతం చేశారని పేర్కొన్నారు. ఈద్–ఉల్–అధా పర్వదినాన్ని కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి ప్రశాంతంగా జరుపుకోవాలని కోరుతూ, అల్లాహ్ అనుగ్రహంతో అందరి జీవితాలు సుఖసంతోషాలతో, శాంతియుతంగా వర్ధిల్లాలని ఆకాంక్షించారు. తెలంగాణతో పాటు దేశ విదేశాల్లో నివసిస్తున్న తెలంగాణ ముస్లింలందరికీ ఎంపీ వద్దిరాజు హృదయపూర్వక బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు.





## కళ్యాణ్ పురి కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డికి వినతిపత్రం

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):– బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ చిల్కానగర్ డివిజన్లోని కళ్యాణపురి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు వారి కార్యవర్గ సభ్యులతో కలిసి ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి ని వారి నివాసంలో కలిసి మర్యాదపూర్వకంగా వారికి శాలువాతో సత్కరించి కళ్యాణ్పూరి కమ్యూనిటీ హాల్ నిర్మాణం కొరకు నిధులు కేటాయించాల్సిందిగా వినతి పత్రం అందజేశారు.అనంతరం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ చిల్కానగర్ డివిజన్లో 80 శాతం పనులు పూర్తి చేశామని మిగిలిన 20 శాతం పనులు కమ్యూనిటీ హాల్స్ సీబరేజ్ పైప్ లైన్లు ఉన్నాయని కళ్యాణ్పురి వెల్ఫేర్ అసోసియేషన్ వారి అభ్యర్థన వీలైనంత తొందరలో కమ్యూనిటీ హాల్ నిర్మాణం కొరకు నిధులు వెచ్చించి వీలైనంత తొందరలో కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేస్తామని వారికి హామీ ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో కళ్యాణపురి వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు శివరామరాజు వారి వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యుల వికాస్ జనరల్ సెక్రెటరీ, గణేషన్ ఏఎస్ఎన్ మూర్తి ప్రకాష్ రావు అశ్వద్ధామత్ అబ్దుల్లా మొదలగు వారు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే పరమావధిగా, నియోజకవర్గ అభివృద్దే లక్ష్యంగా అనునిత్యం ప్రజలకు అందుబాటులో బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్



కుత్బుల్లాపూర్ మే 27(వాయిస్ టుడే ): కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులు, సంక్షేమ సంఘాల సభ్యులు, కార్యకర్తలు, అభిమానులు బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ మర్యాదపూర్వకంగా కలిసి పలు ఆహ్వానాలు, వినతిపత్రాలు అందజేశారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం

### ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ఆహ్వానం



కుత్బుల్లాపూర్ మే 27(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుందిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, వివిధ కాలనీల సభ్యులు, మరియు తదితరులు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు.. ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలియజేశారు.



## ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తా : మాజీ కార్పొరేటర్ కొలుకుల జగన్

కుత్బుల్లాపూర్ మే 27(వాయిస్ టుడే ): ప్రజా సమస్యల కోసం తాను నిరంతరం కృషి చేస్తానని జగద్గిరిగుట్ట డివిజన్ మాజీ కార్పొరేటర్ కొలుకుల జగన్ అన్నారు. బుధవారం డివిజన్ పరిధిలోని న్యూ రాజీవ్ గాంధీ నగర్ లో స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న మౌలిక సమస్యలు తెలుసుకోవడానికి బస్తీ ప్రజలతో కలిసి పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం జగన్ మాట్లాడుతూ తాను అధికారంలో ఉన్న లేకున్నా నిరంతరం డివిజన్ ప్రజలతో కలిసి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని అన్నారు. తాను కార్పొరేటర్ గా పదవి బాధ్యతలు చేపట్టిన నాటినుండి డివిజన్ పరిధిలోని అన్ని ప్రాంతాలను కోట్లాది రూపాయలతో అభివృద్ధి చేయడం జరిగిందని తెలిపారు.న్యూ రాజీవ్ గాంధీ నగర్ లో యు జి డి ,తాగునీరు సీసీ రోడ్లు తదితర మౌలిక వసతుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేశానని అన్నారు. మౌలిక వసతుల కల్పన అనేది నిరంతర ప్రక్రియ అని అన్నారు. న్యూ రాజీవ్ గాంధీ నగర్ లో చేపట్టవలసిన అభివృద్ధి పనులను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లి వెంటనే పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ లికార్యక్రమంలో న్యూ రాజీవ్ గాంధీ నగర్ అధ్యక్షులు. సాయిలు యాదవ్. ఆంజనేయులు సాగర్. భీమ్లా నాయక్. హనుమంతు యాదవ్. నాగేందర్.. విటల్. మహేష్. పోచయ్య. సురేష్. కొండల్. రవికుమార్. మహేష్ యాదవ్. మల్లేష్ పాల్గొన్నారు.

# యాదగిరిగుట్ట వర్తక సంఘం రద్దు చేసి టెండర్లు వేయాలి

## దేవాదాయ శాఖ కమిషనర్ కార్యాలయం ఎదుట యాదాద్రి పరిరక్షణ కమిటీ ధర్నా

హైద్రాబాద్ (వాయిస్ టుడే): యాదగిరిగుట్ట కొండపై కొనసాగుతున్న వర్తక సంఘాన్ని తక్షణమే రద్దు చేసి పారదర్శకంగా టెండర్లు నిర్వహించాలని డిమాండ్ చేస్తూ యాదాద్రి పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో బొగ్గులకుంట లోని దేవాదాయ శాఖ కమిషనర్ కార్యాలయం ఎదుట బుధవారం పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. అనంతరం పోలీసులు ఆందోళనకారులను చెదరగొట్టారు. ఈ సందర్భంగా దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావును కలిసి కమిటీ సభ్యులు వినతిపత్రం సమర్పించారు. యాదగిరిగుట్టలో నెల రోజులుగా వివిధ రాజకీయ పార్టీల నాయకులు, నిరుద్యోగ యువకులు కలిసి పోరాటం చేస్తున్నప్పటికీ ప్రభుత్వం, అధికారులు స్పందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కొందరి ప్రయోజనాల కోసం ప్రభుత్వం మౌనం వహిస్తోందని ఆరోపించారు. యాదగిరిగుట్ట కొండపై ప్రస్తుతం కొనసాగుతున్న వర్తక సంఘాన్ని రద్దు చేసి టెండర్ విధానం అమలు చేస్తే దేవస్థానానికి రూ.20 నుంచి రూ.30 కోట్ల వరకు అదనపు ఆదాయం సమకూరుతుందని కమిటీ నాయకులు తెలిపారు. ఆ ఆదాయంతో భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంతో పాటు నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించవచ్చని పేర్కొన్నారు. తమ ఉద్యమానికి మాజీ ఎంపీ, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బూర నర్సయ్య గౌడ్ మద్దతు ప్రకటించినట్లు తెలిపారు. ప్రభుత్వం వెంటనే వర్తక సంఘాన్ని రద్దు చేసి టెండర్ నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాటబత్తిని ఆంజనేయులు, పల్లపు బాలయ్య, బండ రామస్వామి, దేవపూజ అశోక్, బుగ్గా ఆంజనేయులు, కొన్నె సంజీవ్, బండి అనిల్, ముక్కెర్ల వెంకటేష్, నర్సింహా, కర్రె ప్రవీణ్, మాటూరి బాలయ్య, మిర్యాల కృష్ణ, పల్లపు రవి, దార నవీన్, దొమ్మాట ప్రభాకర్, మందోజ్ నరేష్, వాల్మీకి అజయ్, సుధాగాని శివ, మెరుగు వెంకటేష్, కర్రె శ్యామ్, లక్ష్మయ్య, గుండు కుమార్, లింగాల వెంకటేష్, పులగం నరేష్, కాంటెకర్ శ్రవణ్, కారుమించి నాగేందర్ రెడ్డి, గడ్డమీది శ్రీకాంత్, శ్రీనాథ్, బుదారం రమేష్, గణేష్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.







## జీహెచ్ఎంసీ ఎన్నికల్లో బీజేపీ, ఆర్పిఐ(ఏ) కూటమి పొత్తుపై చర్చలు

హైదరాబాద్, మే 27: కేంద్రంలోని జాతీయ ప్రజాస్వామ్య కూటమి (ఎన్డీఏ) భాగస్వామ్య పక్షాలు తెలంగాణలో కలిసి నడవడానికి ఒక బలమైన పునాది పడిందని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (ఏ) జాతీయ కార్యదర్శి పేరం శివనాగేశ్వర రావు గౌడ్, టి.రాజ్ కుమార్ లు తెలిపారు. ఎన్డీఏ ప్రభుత్వంలో కీలక భాగస్వామిగా ఉన్న ఆర్పిఐ (ఏ) జాతీయ అధ్యక్షుడు, కేంద్రమంత్రి రాందాస్ అథవాలే ఆదేశాల మేరకు పార్టీ తెలంగాణ రాష్ట్ర ప్రతినిధులు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావును కలిసి చర్చించారు. అనంతరం వారు వినతి పత్రాన్ని రాంచందర్రావుకు అందజేశారు. ఈ సందర్భంగా పేరం శివనాగేశ్వర రావు గౌడ్ మాట్లాడుతూ... వచ్చే జీహెచ్ఎంసీ ఎన్నికలతో పాటు, భవిష్యత్తులో తెలంగాణలో జరగబోయే అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలలో ఇరు పార్టీలు కలిసి పనిచేయడానికి పొత్తుల ప్రక్రియకు శ్రీకారం చుట్టడం జరిగిందని తెలిపారు. పొత్తు అంశాన్ని తెలంగాణ బీజేపీ కోర్ కమిటీ సమావేశంలో చర్చించి త్వరలోనే ఒక నిర్ణయం తీసుకుంటామని రాంచందర్ రావు హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు.




## అక్రమంగా తరలించిన పశువులను తక్షణమే స్వాధీనం చేసుకోవాలి

### రాష్ట్ర డీజీపీని కలిసి విజ్ఞప్తి చేసిన గోశాల ఫెడరేషన్ ప్రతినిధులు

హైదరాబాద్, మే 27: బక్రీద్ పండుగ సందర్భంగా గ్రేటర్ హైదరాబాద్ మహానగరంలోకి అక్రమంగా తరలించిన పశువులను తక్షణమే స్వాధీనంచేసుకుని వాటిని గోశాలలకు తరలించాలని తెలంగాణ గోశాల ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ అగర్వాల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం రాష్ట్ర డీజీపీ సివి ఆనంద్ ఐపిఎస్, మహేష్ భగవత్ ఐపిఎస్ లను మహేష్ అగర్వాల్ ఆధ్వర్యంలో ప్రతినిధి బృందం కలిసి వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పశువులను అక్రమంగా తరలించిన వారితో పాటు పశువులను నిల్వచేసిన వారిపై చట్టపరంగా కేసులు నమోదు చేసి తగు చర్యలు తీసుకోవాలని కోరారు. చెక్ పోస్టుల్లో వాహనాలను వదిలిపెట్టిన పోలీసు అధికారులపై శాఖపరమైన దర్యాప్తు చేపట్టాలని అన్నారు. పోలీసు, జీహెచ్ఎంసీ, గోశాలల ప్రతినిధులతో కూడిన సంయుక్త టాస్కోఫోర్స్ రాత్రిపూట దాడులు నిర్వహించాలని సూచించారు. విచారణ చేయకుండా వదిలేస్తే హైకోర్టు ధిక్కరణ వాజ్యం దాఖలు చేస్తామని ఆయన హెచ్చరించారు. పశువులను అక్రమంగా తరలించిన 26 వాహనాలకు సంబంధించిన చర్యల నివేదికను 24 గంటల్లోపు అందించాలని కోరారు. కార్యక్రమంలో లవ్ ఫర్ కౌ ట్రస్ట్ ధర్మకర్త రిద్దీష్ జాగీర్దార్, ప్రాణిమిత్ర సంఘ్ అధ్యక్షుడు జస్రాజ్ శ్రీశ్రీమాల్, కరుణ ఇంటర్నేషనల్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీపాల్ దేష్ లెహ్రా పాల్గొన్నారు.



## రోడ్డు తవ్వారు.. ప్యాచ్ వర్క్ మరిచారు!

నల్లకుంట, మే 27: ఫీవర్ ఆసుపత్రి చౌరస్తాలో ప్రధాన రహదారిని తవ్వి మరమ్మతులు చేసిన అధికారులు, తిరిగి ప్యాచ్ వర్క్ చేయడం మరిచారు. దీంతో వాహనదారులు నిత్యం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డుపై కంకర తేలడంతో ద్విచక్ర వాహనదారులు స్కిడ్ అయి కిందపడుతున్నారని సామాజిక కార్యకర్త బంటు సురేందర్ తెలిపారు. అధికారులు వెంటనే స్పందించి రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.



## అంజయ్యనగర్‌లో పాదయాత్ర చేసిన జెకె శేఖర్ యాదవ్

కుత్బుల్లాపూర్ మే 27(వాయిస్ టుడే ): కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ జెకె శేఖర్ యాదవ్ జగద్గిరిగుట్ట 280 వ డివిజన్ అంజయ్య నగర్‌లో పాదయాత్ర నిర్వహించారు. బస్తీ వాసుల కోరిక మేరకు ఆయన అక్కడి ప్రజలను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ముఖ్యంగా తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని స్థానికులు తెలిపారు. కొత్త బోర్ వేయించడం తో పాటు పాత బోర్లను మరమ్మతులు చేయించాలని వారు కోరారు. దీనిపై స్పందించిన శేఖర్ యాదవ్ సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే కొత్త బోర్ ఏర్పాటు విషయాన్ని ఎంపీ ఈటెల రాజేందర్ దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారమే తమ ప్రధాన లక్ష్యమని, కాలనీలో అవసరమైన మౌలిక సదుపాయాల కోసం నిరంతరం కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అరుణ్, శ్రీహరి, రమేష్, జగన్ ముదిరాజ్, ముత్యాల్ మరియు బస్తీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



## నాగారం డివిజన్ కృష్ణానగర్ కాలనీని సందర్శించిన డిప్యూటీ కమీషనర్ వాణిరెడ్డి

నాగారం, మే 27:-(వాయిస్ టుడే) కాంగ్రెస్ నాయకుల పిలుపుమేరకు నాగారం డివిజన్ టిపిఎస్ కృష్ణానగర్ కాలనీని ఘట్కేసర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ వాణిరెడ్డి బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా కాలనీలో ఉన్న శ్రీశ్రీశ్రీ నల్ల పోచమ్మ అమ్మవారిని దర్శించుకుని కాలనీలో ఉన్న సమస్యలు కాంగ్రెస్ నాయకులతో డిప్యూటీ కమిషనర్ వాణి రెడ్డి చర్చించారు. రాబోయే వర్షాకాలం దృష్టిలో ఉంచుకొని ఎమర్జెన్సీ వర్క్స్ డిప్యూటీ కమిషనర్ కి ఈ సందర్భంగా నాగారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వివరించారు. ఈ కార్యక్రమంలో నాగారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పర్వత్ రెడ్డి, యువ నాయకులు జీవన్ రెడ్డి, టీపీఎస్ కాలనీ ప్రెసిడెంట్ సంతోష్ రెడ్డి, డి ఈ నరేష్, ఏ ఈ రవి కిరణ్, వర్క్ ఇన్స్పెక్టర్ రాజు, రఘుపతి రెడ్డి, రామ్ రెడ్డి, కాలనీవాసులు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## దుండిగల్ మండలంలో చెరువులు, కుంటల కబ్జాపై అధికారులకు ఫిర్యాదు



కుత్బుల్లాపూర్ మే 27(వాయిస్ టుడే ): దుండిగల్ గండి మైసమ్మ మండల పరిధిలోని బహుదూర్ పల్లి 294 డివిజన్ లోని సందెయ్యకుంట, బాబా ఖాన్ చెరువు, పీర్జాది కుంట, నేరెళ్ల కుంటలను కొందరు ఆక్రమించి అక్రమ కట్టడాలు నిర్మిస్తున్నారని గ్రామస్తులు ఆరోపించారు దీనిపై గ్రామ ప్రజల తరపున ఏ.ఆర్.సాదు యాదవ్ రెవెన్యూ ఇరిగేషన్ అధికారులకు ఫిర్యాదు చేశారు. ప్రభుత్వ జల వనరులు కుదించుకుపోయి భవిష్యత్తులో ప్రజలకు ఇబ్బందులు తలెత్తే ప్రమాదం ఉందని, వెంటనే అక్రమ కట్టడాలు తొలగించి కుంటలకు ఫెన్సింగ్ ఏర్పాటు చేసి పరిరక్షించాలని రెవెన్యూ ఇరిగేషన్ అధికారులను వారు కోరారు. అధికారులు స్పందించి చర్యలు తీసుకుంటేనే జల వనరులు కాపాడబడతాయని గ్రామస్తులు ఆశాభావం వ్యక్తం చేశారు.

## ప్రాణహాని ఉందంటూ రాష్ట్ర మానవ హక్కుల కమిషన్‌ను ఆశ్రయించిన బాధితుడు



నాంపల్లి : మే 27 ( వాయిస్ టుడే ): తన నానమ్మను చంపి , ఆత్మహత్యగా చిత్రీకరించిన వారిపై చర్యలు తీసుకోవాలని ఓ బాధిత మనవడు రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ లో ఫిర్యాదు చేశారు. ఆస్తి కోసం సొంత కుటుంబ సభ్యులే ఈ చర్యకు పాల్పడ్డారని పోతారం గ్రామం , మంథని మండలం , పెద్దపల్లి జిల్లాకు చెందిన జనగరి మొండి అనే వ్యక్తి కమిషన్ దృష్టికి తీసుకెళ్లారు. తన నానమ్మ నాగమ్మకు చెందిన ఎకరం భూమిని కాజేయలని తమ పెద్దమ్మ జనగరి పార్వతి కుట్ర చేశారని తెలిపారు. అయితే ఆ భూమిని కుటుంబ సభ్యులు అందరికి పంచాలని తన నానమ్మ కోర్టును అశ్రయించిందని , అది జీర్ణించుకోలేక ఆమెను హతమార్చి , ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు చిత్రీకరించారని ఆరోపించారు. ఈ విషయంపై స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తనకు వారి నుండి ప్రాణహాని ఉందని... తనకు రక్షణ కల్పించి , దోషులను శిక్షించేలా చర్యలు తీసుకోవాలని కమిషన్ ను వేడుకున్నాడు.

# కూకట్‌పల్లిలో అభివృద్ధి జోరు.. ఈవీ బస్సుల ప్రారంభం

### -- నిరుపేదలకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పట్టాల పంపిణీ



కూకట్‌పల్లి: మే 27(వాయిస్ టుడే) కూకట్‌పల్లి నియోజకవర్గంలో ప్రజా రవాణా అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో భాగంగా రెండు కీలక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. కూకట్‌పల్లి డిపోకు 60 ఎలక్ట్రిక్ బస్సులను కేటాయించిన సందర్భంగా ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించగా, మరోవైపు కైతలాపూర్‌లో 62 మంది నిరుపేదలకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పట్టాలను మంత్రి చేతుల మీదుగా పంపిణీ చేశారు. కూకట్‌పల్లి డిపోలో నిర్వహించిన కార్యక్రమానికి రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరై 60 ఎలక్ట్రిక్ బస్సులను ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఎమ్మెల్సీ నవీన్ కుమార్, మేడ్చల్ జిల్లా కలెక్టర్ మను చౌదరి, రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆర్టీసీలో పలు సంస్కరణలు చేపట్టిందని తెలిపారు. ప్రస్తుతం హైదరాబాద్ నగరంలో 545 ఈవీ బస్సులు నడుస్తున్నాయని, కేంద్ర ప్రభుత్వ పథకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా మరో 2,200 ఈవీ బస్సులను ప్రవేశపెట్టేందుకు చర్యలు కొనసాగుతున్నాయని వెల్లడించారు. నగరంలో వేగంగా విస్తరిస్తున్న కొత్త కాలనీలకు అనుగుణంగా ప్రజా రవాణా వ్యవస్థను కూడా విస్తరిస్తున్నామని పేర్కొన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యంతో పాటు కొత్త బస్సుల కొనుగోలు ద్వారా మహిళలను యజమానులుగా నిలబెట్టే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు.

కూకట్‌పల్లి ప్రాంతాన్ని కాలుష్య రహితంగా తీర్చిదిద్దడంలో ఈవీ బస్సులు కీలక పాత్ర పోషిస్తాయని, డిపో విస్తరణలో భాగంగా ఐదు ఎకరాల్లో కొత్త డిపో ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. అలాగే ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని, త్వరలోనే సమస్యలన్నీ పరిష్కారమవుతాయని హామీ ఇచ్చారు. ఇక కైతలాపూర్‌లో నిర్వహించిన మరో కార్యక్రమంలో ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చేతుల మీదుగా 62 మంది నిరుపేదలకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పట్టాలను అందజేశారు. అనంతరం ఒక లబ్ధిదారుడి ఇంటిలో మంత్రి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ హైదరాబాద్‌ను విశ్వనగరంగా తీర్చిదిద్దాలంటే కలుషితంలేని త్రాగునీరు, మెరుగైన రహదారులు, విద్యుత్, పటిష్టమైన డ్రైనేజీ వ్యవస్థ వంటి మౌలిక సదుపాయాల కల్పన అత్యవసరమని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం మహిళల అభివృద్ధికి పెద్దపీట వేస్తోందని, ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత విద్యుత్, మహిళా సంఘాలకు బస్సుల కేటాయింపు, పెట్రోల్ బంకుల పంపిణీ వంటి పథకాల ద్వారా మహిళల ఆర్థిక సాధికారతకు కృషి చేస్తోందన్నారు. చదువుకున్న యువతకు ఉపాధి అవకాశాల కోసం స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ కూకట్‌పల్లి నియోజకవర్గంలో అధిక శాతం నిరుపేద కుటుంబాలు ఉన్నాయని, మరిన్ని నిధులు కేటాయించి పెద్ద ఎత్తున డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణం చేపట్టాలని మంత్రిని కోరారు. ఈ కార్యక్రమాల్లో ప్రభుత్వ విప్ మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఎమ్మెల్సీ నవీన్ కుమార్, కలెక్టర్ మను చౌదరి, జోనల్ కమిషనర్, ఎమ్మార్వో, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, స్థానికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సంచార తెగల సంక్షేమ సమితి ఆధ్వర్యంలో జూన్‌లో విద్యార్థిని, విద్యార్థుల ఆత్మీయ సమేళనం

నాగారం, మే 27: సంచార తెగల బంధుమిత్రులకు, కార్యకర్తలకు మరియు శ్రేయోభిలాషులకు చెందిన ఈ విద్యా సంవత్సరంలో (2025-2026) పదవ తరగతి, ఇంటర్‌మీడియట్ మొదటి మరియ ఫైనల్ పరీక్షల్లో ఉత్తీర్ణులైన సంచార తెగల విద్యార్థిని, విద్యార్థులను అభినందించేందుకు ఆత్మీయ సమేళనాన్ని జూన్ 2026 లో నిర్వహిస్తున్నట్లు సంచార తెగల సంక్షేమ సమితి బుధవారం ఒక ప్రకటనలో తెలిపింది.. మన పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దే ఈ మహత్తర కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి మీ సహకారం ఎంతో అవసరం అనీ, సంచార తెగల వారు చేయవలసింది ఏమనగా మీ ప్రాంతంలోని ఉత్తీర్ణులైన సంచార తెగల విద్యార్థుల వివరాలను సేకరించి, క్రింది తేదీ లోగా మా ప్రతినిధులకు అందజేయవలసిందిగా కోరుతున్నాము. వివరాలు పంపడానికి చివరి తేదీ: 31-05-2026 అని తెలిపింది. కార్యక్రమం తేదీ: 07 జూన్ 2026, సమయం ఉదయం 10:00 నుండి సాయంత్రం 3:00 వరకు ఉంటుందని తెలిపారు. వేదిక వైఎంఐఎమ్ బిల్డింగ్ 4వ ఫ్లోర్, కోటి మెటర్నిటీ హాస్పిటల్ దగ్గర్లో, కోటి భాగ్యనగరంలో జరుగుతుందని, సంప్రదించవలసిన ఫోన్ నంబర్లు: మీరు వివరాలను పంపడానికి లేదా ఇతర సమాచారం కోసం క్రింది నాయకులను సంప్రదించగలరు: రేండ్ల శంకర్ జి 9908805688, చెవ్వ చిత్తరంజన్ 9640723980.



## దమ్మాయిగూడ4వ డివిజన్‌లోని పలు కాలనీలను సందర్శించిన ఎంఎంసి జోనల్ కమీషనర్

నాగారం, మే 27: ఎంఎంసీ జోనల్ కమిషనర్ సంచిత్ గంగ్వార్ (ఐఎఎస్) బుధవారం ఎంఎంసీ పరిధిలోని దమ్మాయిగూడ 4వ డివిజన్‌లోని సైలెంట్ ఎన్‌క్లేవ్, సన్‌షైన్ కాలనీ, జీవీఆర్ ఎన్‌క్లేవ్, గార్డెన్యా ఎన్‌క్లేవ్, సురక్ష ఎన్‌క్లేవ్, ఈశ్వరయ్య ఎన్‌క్లేవ్, మారుతి నగర్ కాలనీ మరియు కుందన్‌పల్లి కేఎస్ఆర్ టౌన్‌షిప్ రోడ్డును సందర్శించి పెండింగ్‌లో ఉన్న సీసీ రోడ్లు మరియు మురుగునీటి పైప్‌లైన్ పనులను పరిశీలించారు. ఈ పరిశీలన కార్యక్రమంలో మెడ్చల్, మల్కాజిగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి (డీసీసీ) ముప్పా రామారావు, పోటీ చేసిన కౌన్సిలర్ శ్రీనివాస్ రెడ్డి, ప్రసాద్ గౌడ్, మాజీ సర్పంచ్ అనురాధ యాదగిరి గౌడ్, స్థానిక కాలనీల నివాసితులు పాల్గొని పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనుల పూర్తి గురించి చర్చించారు. పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జోనల్ కమీషనర్ కు విజ్ఞప్తి చేశారు.

## మద్యం మత్తులో ఘర్షణ

### కూకట్‌పల్లిలో హత్య కేసు గంటల్లోనే ఛేదించిన పోలీసులు

కూకట్‌పల్లి: మే 27(వాయిస్ టుడే): కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన క్రైమ్ నెం. 772/2026, U/S 103(1) దీమీ హత్య కేసును కూకట్‌పల్లి పోలీసులు అత్యంత చాకచక్యంగా వ్యవహరించి కొద్ది గంటల్లోనే ఛేదించి నిందితుడిని అరెస్ట్ చేశారు. వివరాల్లోకి వెళితే.. ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన 54 ఏళ్ల జంషెద్ అహ్మద్ ప్రస్తుతం కూకట్‌పల్లిలోని రాజీవ్ గాంధీ నగర్‌లో నివాసం ఉంటూ ఓ ప్రైవేట్ సంస్థలో ఉద్యోగం చేస్తున్నాడు. అతడితో కలిసి బీహార్ రాష్ట్రానికి చెందిన 34 ఏళ్ల ముకేష్ కుమార్ ఝా కూడా అదే ట్రాన్స్‌ఫార్మర్ తయారీ కంపెనీలో పనిచేస్తూ నివసిస్తున్నాడు. ఈ నెల 26వ తేదీ రాత్రి ప్రశాంత్ నగర్‌లో ఇద్దరూ కలిసి మద్యం సేవిస్తున్న సమయంలో డబ్బుల లావాదేవీల విషయంలో తలెత్తిన వివాదం తీవ్ర వాగ్వాదానికి దారితీసింది. ఆగ్రహానికి లోనైన జంషెద్ అహ్మద్ అక్కడే ఉన్న కిచెన్ కత్తిని తీసుకుని ముకేష్ కుమార్ ఝా ఛాతి భాగంలో పొడవడంతో అతడు తీవ్ర గాయాలపాలై అక్కడికక్కడే మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. సమాచారం అందుకున్న వెంటనే కూకట్‌పల్లి పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. దర్యాప్తులో భాగంగా పరిసర ప్రాంతాల సీసీటీవీ ఫుటేజ్‌ను పరిశీలించడంతో పాటు ప్రత్యక్ష సాక్షులను విచారించి, సాంకేతిక ఆధారాలను సేకరించగా నిందితుడి ప్రమేయం నిర్ధారణ అయింది. అనంతరం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసిన పోలీసులు వేగంగా గాలింపు చర్యలు చేపట్టి నిందితుడు జంషెద్ అహ్మద్‌ను అదే రాత్రి రాజీవ్ గాంధీ నగర్ ప్రాంతంలో అదుపులోకి తీసుకున్నారు. విచారణలో నిందితుడు నేరాన్ని ఒప్పుకున్నట్లు పోలీసులు వెల్లడించారు. అనంతరం అతడిని అరెస్ట్ చేసి న్యాయస్థానంలో రిమాండ్ నిమిత్తం హాజరుపరుస్తున్నట్లు తెలిపారు.



## ప్రగతి నగర్‌లో ఘనంగా జిట్టా సునీల్ యాదవ్ జన్మదిన వేడుకలు

కూకట్‌పల్లి: మే 27(వాయిస్ టుడే): కైతలాపూర్ డివిజన్ పరిధిలోని ప్రగతి నగర్ కమ్యూనిటీ హాల్‌లో కూకట్‌పల్లి నియోజకవర్గం సీనియర్ కాంగ్రెస్ నాయకులు జిట్టా సునీల్ యాదవ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు కాలనీలకు చెందిన ప్రజలు, అభిమానులు, రాజకీయ ప్రముఖులు, స్నేహితులు పెద్ద ఎత్తున హాజరై జిట్టా సునీల్ యాదవ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కేక్ కట్ చేసి పూలమాలలు వేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి, కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్ మాట్లాడుతూ, జిట్టా సునీల్ యాదవ్ పార్టీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న అంకితభావం కలిగిన నాయకుడని కొనియాడారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ఎల్లప్పుడూ ముందుండి సేవలందిస్తున్నారని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

ఈ వేడుకల్లో మాజీ కార్పొరేటర్లు పగడాల బాబురావు, కోడిచెర్ల మహేందర్, తూము శ్రావణ్ కుమార్, కాంగ్రెస్ నాయకులు, ఏ బ్లాక్ అధ్యక్షులు పి నాగిరెడ్డి, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, గుడెప్ నాగారాజ్, గాలి బాలాజీ, శేరి సతీష్ రెడ్డి, పుష్ప రెడ్డి, యాదగిరి, తూము మనోజ్ కుమార్, దినేష్, ప్రతాప్ రెడ్డి, రాచమల్ల శేఖర్ గౌడ్, తూము సంతోష్, రమేష్, కృష్ణ రాజ్‌పుత్, ప్రవీణ్, అసిఫ్, సచిన్ తదితరులు పాల్గొని సునీల్ యాదవ్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం అభిమానులు మిఠాయిలు పంపిణీ చేసి సంబరాలు నిర్వహించగా, కార్యక్రమం ఆత్మీయ వాతావరణంలో ఉత్సాహంగా సాగింది. స్థానిక ప్రజలు సునీల్ యాదవ్ సామాజిక సేవా కార్యక్రమాలను గుర్తుచేసుకుంటూ, ప్రజలకు మరింత చేరువై సేవలు కొనసాగించాలని ఆకాంక్షించారు.




## 20 ఏళ్ల సేవలకు మహానంది గౌరవం

### అన్యోన్య దాంపత్యాలకు వారధిగా నిలిచిన కొండి జయంత్ కుమార్‌కు 2026 మహానంది అవార్డు...

సికింద్రాబాద్, మే 27 (వాయిస్ టుడే ప్రతినిధి): గత 20 సంవత్సరాలుగా అనేక మంది యువజంటలను ఒక్కటిచేసి అన్యోన్య దాంపత్యాలకు మార్గదర్శకుడిగా నిలుస్తున్న మ్యారేజ్ బ్యూరో నిర్వాహకుడు కొండి జయంత్ కుమార్ "2026 మహానంది అవార్డు" అందుకున్నారు. తెలంగాణ మ్యారేజ్ బ్యూరో మీడియేటర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ 5వ వార్షికోత్సవం సందర్భంగా గురువారం రవీంద్రభారతిలో నిర్వహించిన 2026 మహానంది అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. తెలంగాణ మ్యారేజ్ బ్యూరో మీడియేటర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్ చేతుల మీదుగా జయంత్ కుమార్ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా జయంత్ కుమార్ మాట్లాడుతూ.. వధూవరుల విద్య, అభిరుచులు, మతాలు, ఆలోచనా విధానాలను సమగ్రంగా తెలుసుకొని జీవితాంతం ఆనందంగా కలిసి జీవించేలా జంటలను కలపడం తనకు ఎంతో సంతృప్తిని ఇస్తుందని తెలిపారు. ఆయన సేవలను పలువురు అభినందించారు.

# కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వశాఖ ఏర్పాటు చేయాలి

## కేంద్రం బడ్జెట్ లో బీసీల అభివృద్ధికి రెండు లక్షల కోట్లకు పెంచాలి...

## జాతీయ బిసి కమిషన్ చైర్మన్‌తో జాతీయ బిసి సంక్షేమ సంఘం నేతల చర్చలు...



సికింద్రాబాద్, మే 27 (వాయిస్ టుడే ప్రతినిధి): కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని, కేంద్ర ప్రభుత్వం బీసీల సంక్షేమానికి రెండు లక్షల కోట్ల బడ్జెట్ కేటాయించి ఆర్థిక, విద్య, ఉద్యోగ, శిక్షణ, అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని జాతీయ బి.సి కమిషన్ కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేయాలని జాతీయ బీసీ సంఘం సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య కోరారు. ఈ మేరకు బుధవారం ఢిల్లీలోజాతీయ బీసీ కమిషన్ చైర్మన్ సాద్వి నిరంజన్ జ్యోతి ను జాతీయ బీసీ సంక్షేమ సంఘం నాయకులు కలిసి చర్చలు జరిపారు. ఈ చర్చలలో ఆర్.కృష్ణయ్య, బి.సి సంక్షేమ సంఘం నాయకులూ పెరికె సురేష్, ఆశిష్ గౌడ్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు. స్వాతంత్ర వచ్చి 77 సంవత్సరాలు గడిచిన 56% జనాభా గల బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయకపోవడం ఈ కులాల అభివృద్ధి జరగడం లేదనీ, అన్నీ సామాజిక వర్గాలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ లు యున్నవి. కానీ బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయకపోవడం వలన న్యాయం జరుగదని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం బీసీలకు విద్యా ఉద్యోగ రంగాలలో 27 శాతం రిజర్వేషన్లు పెట్టారు వీటికి అనుబంధంగా ఆర్థికపరమైన రాయితీలు స్కాలర్ షిప్ లు, ఫీజు రియంబర్స్ స్కీము మంజూరు, హాస్టల్స్, గురుకుల పాఠశాలలు, నవోదయ పాఠశాలలు, మంజూరుకు బడ్జెట్ కేటాయించడం లేదు. ప్రత్యేక హాస్టళ్ళు -- విద్యా సంస్థలు లేకపోతే బి.సి లు ఎలా చదువుకుంటారని తెలిపారు. విద్యా సంబంధమైన రాయితీలు స్కాలర్ షిప్ లు, ఫీజులు, హాస్టళ్ళు లేకపోతే ఆర్థికంగా అత్యంత వెనుక బడిన కులాలు ఎలా చదువుకుంటారని సాద్వి నిరంజన్ జ్యోతికి తెలిపారు. ఐ.ఐ.టి - ఐ.ఐ.యం - నీట్ లాంటి ముఖ్యమైన కోర్సులు చదివే బీసీ విద్యార్థులకు ఈ కోర్సుల ఫీజులు చాలా ఎక్కువగా ఉన్నవి. ఒక లక్షా 30 వేల నుండి ఒక లక్షా 70 వేల వరకు ఫీజులు ఉన్నవి. పైగా బీసీలకు క్రిమిలేయర్ ఆర్థిక పరిమితి విధించారు అత్యంత వెనకబడిన కులాల వారు సీట్లు పొందినప్పటికీ ఫీజు కట్టే సోమత లేక చదువు మానుకుంటున్నారని చైర్మన్ దృష్టికి తీసుకువచ్చారు. రెండు తెలుగు రాష్ట్రాలు. విద్యా రంగంకు అత్యంత ప్రాదాన్యత ఇచ్చి ఉచిత విద్యా 3వ తరగతి నుండి పి.జి వరకు ఇస్తున్నారు. ముఖ్యంగా 6వేల హాస్టళ్ళు, 1500 గురుకుల పాఠశాలలో 24 లక్షల మందికి ఉచిత భోజన వసతి కల్పిస్తున్నారు. అలాగే 30 లక్షల మందికి కాలేజీ విద్యార్థుల ఫీజు రియంబర్స్ మెంట్ అమలు చేస్తున్నారు.విద్యకు అత్యంత ప్రాదాన్యత ఇస్తున్నారు.

విద్య వలన జ్ఞాన సమాజం ఏర్పడుతుంది. సమాజంలో ప్రతి పౌరుడు సభ్యతతో - సంస్కారవంతంగా జీవిస్తారు. దీని మూలంగా సమాజంలో శాంతియుతంగా ఉన్నత జీవన ప్రమాణాలతో జీవిస్తారు. ఆరోగ్య స్పృహ ఎక్కువగా వస్తుంది. దీని మూలంగా ప్రభుత్వం వైద్య, ఆరోగ్యం పై పెట్టె బడ్జెట్ ఖర్చు తగ్గుతుంది. అలాగే శాంతిభద్రతలు కూడా చక్కగా ఉండడంతో పోలీసు శాఖపై పెట్టే ఖర్చు కూడా తగ్గుతుంది. ఇలా ఒకదాని పై ఒకటి ప్రత్యక్షంగా, పరోక్షంగా సమాజంలో విప్లవాత్మకమైన మార్పులు వస్తాయి. విద్య ద్వారానే మనుషులలో నైతిక, సామాజిక, మానవ విలువలు పెరుగుతాయి. అప్పుడే సమాజం సజావుగా కొనసాగుతుంది. సమాజంలో కనిపిస్తున్న అత్యాచారాలు, హత్యలు, దోపిడీలు విద్య ద్వారానే నిర్మించగలశీ. సమాజంలో ఉన్న దోపిడీ, పీడన, వివక్ష, అసమానతలు, అణచివేతలకు విద్య ద్వారానే పరిష్కారం లభిస్తుందని, అజ్ఞానం అమాయకత్వం, విద్య ద్వారానే నిర్మించగలశీ. భారత దేశాన్ని పట్టి పీడిస్తున్న అనేక సమస్య లకు విద్య ద్వారానే పరిష్కారం లభిస్తుంది. రాకెట్ స్పీడ్ తో వెలుగుతున్న ఆధునిక విజ్ఞాన ప్రపంచంలో విద్య ద్వారానే భారత్ పోటీని ఇవ్వగలుగుతుంది. భవిష్యత్తులో మానవ మనుగడకు ఎదురవుతున్న సవాళ్లను, వాతావరణ కాలుష్యం, పర్యావరణ పరిరక్షణ విద్య ద్వారానే జాతిని జాగృతం చేయగలుగుతాం. ఒక వ్యక్తి నిర్మాణం -- కుటుంభ నిర్మాణం -- సమాజ నిర్మాణం విద్యా ద్వారానే జరుగుతుంది. విద్య ఒక్కటే మానవ వికాసానికి మార్గం. విద్య ద్వారానే బడుగు వర్గాలకు సాంఘీక సమానత్వం - సామాజిక న్యాయం దక్కుతుంది. ప్రపంచంలో నేడు అగ్రదేశాలుగా చలామణి అవుతున్న అమెరికా, ఇంగ్లాండ్, చైనా, జపాన్, రష్యా, ఇటలీ, ఫ్రాన్స్, జర్మనీ 100% విద్య వలననే అగ్రదేశాలుగా గుర్తించబడ్డాయి. విద్యా ద్వారానే భారతదేశంలోనే శక్తి వంతమైన దేశంగా రూపొందుతుంది. పరిశ్రమలు రావడం, యాంత్రీకరణ చెందడం మూలంగా కులవృత్తులు - చేతివృత్తులు దెబ్బతిన్నాయి. దీనితో ఈ కుల వృత్తుల వారు వృత్తులు కోల్పోయి ఆకలి చావులకు గురవుతున్నారు. వీరికి ఆర్థికంగా చేయూతనిచ్చి ప్రతి కుటుంబానికి 10 లక్షల నుండి 50 లక్షల వరకు సబ్సిడీ రుణాలు మంజూరు చేయాలని కోరారు. అలాగే రాజీవ్ ఫెలో షిప్ పథకం కింద అర్హులైన పిఎహ్డి స్కాలర్స్ అందరికీ స్టై ఫండు మంజూరు చేయాలని, గురుకులపాఠశాల, హాస్టల్ భవనాల నిర్మాణాలకు బడ్జెట్ కేటాయించాలని కోరారు. పారిశ్రామిక పాలసీలలో, కాంట్రాక్టుల కేటాయింపులో బీసీలకు 50 శాతం కోటా ఇవ్వాలని సాధ్వి నిరంజన్ జ్యోతిను కోరారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ప్రభుత్వాలు అమలు చేసే బీసీ పథకాలకు 60 శాతం మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వాలని కోరారు.

### కేంద్రానికి సిఫార్సు చేస్తామని హామీ

బీసీల డిమాండ్లు న్యాయమైనవని, ఈ డిమాండ్లు పరిశీలించి కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేస్తామని చైర్మన్ సాద్వి నిరంజన్ జ్యోతి హామీ ఇచ్చారు. తెలుగు రాష్టాలు అమలు చేస్తున్న ఫీజు రియంబర్స్ మెంట్, స్కాలర్ షిప్ లు, హాస్టళ్ళు, గురుకుల పాఠశాలలు దేశమంతా అమలు చేయడానికి చర్యలు తీసుకుంటామని సాద్వి నిరంజన్ జ్యోతి హామీ ఇచ్చారన్నారు.

# బదిలీ నిబంధనలను తుంగలో తొక్కుతున్న అధికారులు: టిజిఈ జెఏసి

సికింద్రాబాద్, మే 27 (వాయిస్ టుడే ప్రతినిధి): రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులను బదిలీ చేయడానికి ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వులను లక్ష్య పెట్టకుండా కొంత మంది ఉన్నతాధికారులు , తమ ఇష్టారీతిన వ్యవహరిస్తున్నారని దీనిని తెలంగాణ ఉద్యోగుల జాయింట్ ఆక్షన్ కమిటీ తీవ్రంగా వ్యతిరేకించింది. ఈ మేరకు బుధవారం టిజిఈ జేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్, సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాస్ రావు లు ఒక ప్రకటన విడుదల చేశారు. జీవో నెం. 38 ద్వారా ప్రభుత్వం బదిలీలను ఎలా చేయాలో మార్గదర్శకాలు విడుదల చేయడం జరిగిందనీ, అయితే కొన్ని శాఖలలో ఉన్నతాధికారులు తమకు తోచినట్లు ఉత్తర్వులకు వక్ర భాష్యం చెబుతూ నిర్ణయాలు తీసుకొనడం పట్ల తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతుందనీ, ప్రభుత్వం ఉద్యోగుల పట్ల సానుకూలంగా వ్యవహరిస్తున్నా, కొన్ని శాఖల ఉన్నతాధికారులు ఇందుకు భిన్నంగా వ్యవహరిస్తూ ప్రభుత్వం పట్ల ఉద్యోగులలో వ్యతిరేక భావనను పెంపొందించే విధంగా ఉద్దేశ పూరితంగా వ్యవహరిస్తున్నారన్నారు. ఆర్థికశాఖ కొన్ని విభాగాలు, ఆయుష్, సంక్షేమ శాఖలూ (ఎస్సీ, ఎస్టీ, బిసి, ట్రైబల్ వెల్ఫేర్) ఇతర శాఖలలో ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం ఒక స్టేషన్ లో 4 సంవత్సరాలు సర్వీస్ పూర్తి చేసుకున్న వారిని తప్పని సరి బదిలీ చేయాలని, కాని ఈ బదిలీలు 40 శాతం మించకుండా చేయాలని తెలుపగా, ఈ శాఖల అధికారులు మాత్రం 4 సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసుకున్నవారిని మొత్తం బదిలీ చేసిన 40% బదిలీలకు చేరుకోవడం లేదని ఇంకా 4 సంవత్సరాల కంటే తక్కువ సర్వీస్ 3 సంవత్సరాలు పూర్తి చేసుకున్న వారిని కూడా బదిలీ చేస్తామనడం ప్రభుత్వ నిబంధనలకు వక్ర భాష్యం చెప్పడమే నని నాయకులు తెలిపారు. ఎస్సీ డెవలప్మెంట్ కమీషనర్ మరో అడుగు ముందు కేసి ప్రభుత్వం ఉద్యోగ సంఘాల నాయకులకు కల్పించిన వెసులుబాటును ఇవ్వడానికి నిరాకరించడం వివాదస్పదం అవుతోందన్నారు. మరి కొన్ని శాఖల లోను కేవలం అధ్యక్ష, కార్యదర్శులకే మినహాయింపు ఇస్తున్నారని, కానీ ప్రభుత్వ ఉత్తర్వులో కార్యవర్గం మొతానికి వర్తిస్తున్నదని వారు తెలిపారు. అలాగే ఆయుష్ డిపార్ట్మెంట్ లో సైతం ఖాళీలను వెల్లడించక పోవడం, బదిలీ అర్హతకల్గిన ఉద్యోగుల సీనియారిటీ లిస్ట్ ను ప్రకటించక పోవడం, ఉద్యోగుల బదిలీలు కోరుకునే ప్రదేశాలకు సంబంధించిన ఐచ్చికాలను కొరకపోవడం పట్ల ఆందోళన వ్యక్తం అవుతుందన్నారు. మే 31 వరకు మొత్తం బదిలీల ప్రక్రియ ముగిసిపోవాలని ప్రభుత్వం స్పష్టం చేసినప్పటికీ ఆదాయాన్ని సముపార్జించే ఆబ్కారీ, వాణిజ్య పన్నుల శాఖలలో బదిలీల ఊసే లేకపోవడం, ఎటువంటి చర్యలు తీసుకోక పోవడం విస్తు గొలుపుతోందని, రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వులను ఉన్నతాధికారులే పాటించక పోవడం ఏంటని ప్రశ్నించారు. ఇటువంటి అలక్షపూరిత వైఖరిని రాష్ట్ర ముఖ్యమంత్రి. రేవంత్ రెడ్డి, చీఫ్ సెక్రటరీ దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందని, ప్రభుత్వ ఉత్తర్వులు ఉల్లంఘించే వివిధ శాఖల అధికారుల కార్యాలయాల ముందు ధర్నా చేస్తామని, అవసరమైతే చట్టపరశీ గా ముంధుకు వెళ్తామని జేఏసీ నాయకులు తెలిపారు.



## గోషామహల్‌లో బీఆర్ఎస్ సభ్యత్వ నమోదు సన్నాహక సమావేశం

### - బూత్ స్థాయి కార్యకర్తలకు దిశానిర్దేశం

గోషామహల్: మే 27(వాయిస్ టుడే) : బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పురస్కరించుకొని రాష్ట్రవ్యాప్తంగా చేపట్టనున్న సభ్యత్వ నమోదు కార్యక్రమానికి సంబంధించి గోషామహల్ నియోజకవర్గంలో సన్నాహక సమావేశం, బూత్ స్థాయి కార్యకర్తల సమావేశం నిర్వహించారు. కోటి లోని నియోజకవర్గ ప్రధాన కార్యాలయంలో నియోజకవర్గ ఇంచార్జ్ ఆర్.వి. మహేందర్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి నియోజకవర్గ సభ్యత్వ నమోదు నిర్వహణ ఇంచార్జిగా నియమితులైన నాగేందర్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై నాయకులు, కార్యకర్తలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయడంపై పలు కీలక అంశాలపై చర్చించారు. రాష్ట్రంలో జరగనున్న ఎస్ఐఆర్ ప్రక్రియలో పార్టీ నాయకులు, కార్యకర్తలు చురుకుగా పాల్గొని నియోజకవర్గంలోని ఓటర్లకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు.

అలాగే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు ప్రతి బూత్‌కు ఇద్దరు కార్యకర్తలు చొప్పున సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించాలని సూచించారు. ఈసారి సభ్యత్వ నమోదు పూర్తిగా డిజిటల్ విధానంలో సాగనున్నందున, ప్రతి బూత్ స్థాయి కార్యకర్తకు సభ్యత్వ నమోదు ప్రక్రియపై ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ప్రతి కార్యకర్త, ప్రతి నాయకుడు సభ్యత్వ నమోదును ప్రతిష్టాత్మకంగా తీసుకుని విజయవంతం చేయాలని నాయకత్వం సూచించింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఉద్యమ నాయకులు, సీనియర్ నాయకులు, మాజీ డివిజన్ అధ్యక్షులు, పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ముఖ్యంగా ఆనంద్ కుమార్ గౌడ్, గడ్డం శ్రీనివాస్ యాదవ్, బిజిని శ్రీనివాస్, దిలీప్ గనాతే, వాసుదేవరావు, రమేష్ గుప్తా, భూపేందర్, శ్రీనివాస్ యాదవ్, మీసాల క్రాంతి, ప్రియా గుప్తా, మహమ్మద్ సలీం, నరేందర్ యాదవ్, కుమార్, బల్ దేవ్, బద్రి, బల్ దీప్ తదితరులు హాజరయ్యారు.

## హెచ్‌సీఏ టీ20లో సౌత్ సెంట్రల్ రైల్వేస్ ఘన విజయం

### సత్తా చాటిన నిహాల్ రెడ్డి...



సికింద్రాబాద్, మే 27 (వాయిస్ టుడే ప్రతినిధి): హెచ్‌సీఏ టీ20 లీగ్‌లో సౌత్ సెంట్రల్ రైల్వేస్ జట్టు అద్భుత విజయాన్ని సాధించింది. రైల్వేస్ జట్టులో అద్భుత బ్యాటింగ్ చేసిన నిహాల్ రెడ్డి 42 బంతుల్లో 74 పరుగులు చేసి తన ప్రతిభ చాటి జట్టుకు విజయాన్ని అందించడంలో కీలక పాత్ర పోషించాడు. నెక్స్‌జెన్ క్రికెట్ అరేనాలో జరిగిన మ్యాచ్‌లో కంబైన్డ్ డిస్ట్రిక్ట్-2 జట్టుపై సౌత్ సెంట్రల్ రైల్వేస్ జట్టు విజయం సాధించింది. కంబైన్డ్ డిస్ట్రిక్ట్-2 జట్టుపై సౌత్ సెంట్రల్ రైల్వేస్ జట్టు 19 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 172 పరుగులు చేసి విజయాన్ని సాధించింది. నిహాల్ రెడ్డి ఇన్నింగ్స్‌లో 6 ఫోర్లు, 5 సిక్సర్లు ఉన్నాయి. కెప్టెన్ సిగినేని ధృవ కుమార్ రెడ్డి వేగంగా 20 పరుగులు చేసి జట్టుకు శుభారంభం అందించాడు. కీలక సమయంలో బ్యాటర్లు సమిష్టిగా రాణించడంతో సౌత్ సెంట్రల్ రైల్వేస్ జట్టు లక్ష్యాన్ని విజయవంతంగా చేదించింది. బ్యాటింగ్, బౌలింగ్ విభాగాల్లో సమతూక ప్రదర్శన కనబర్చిన రైల్వేస్ జట్టు టోర్నీలో మరో విజయాన్ని ఖాతాలో వేసుకుని సత్తా చాటింది.

# ప్రశ్నించే వ్యక్తులే టార్గెట్‌గా దాడులు

**విజయన్ ఇంట్లో ఈడీ సోదాలు రాజకీయ దాడే..**

**కేంద్ర దర్యాప్తు సంస్థల దుర్వినియోగం...**

**ప్రజల్ని సమీకరించి రాజకీయ, న్యాయ పోరాటం చేస్తాం...**

**అన్ని రంగాల్లోనూ మోడీ సర్కారు వైఫల్యం...**

**సీపీఐ(ఎం) పొలిట్ బ్యూరో సభ్యులు విజయరాఘవన్...**

**ఎన్నికలు పూర్తికాగానే ప్రతిపక్షలపై దాడి..**

**కాక్రోచ్ జనతా పార్టీ వెబ్‌సైట్, ఎక్స్ ఖాతాలను నిషేధించడం దారుణం..**

**సీపీఐ(ఎం) పొలిట్ బ్యూరో సభ్యులు బీవీ.రాఘవులు**




సికింద్రాబాద్, మే 27 (వాయిస్ టుడే ప్రతినిధి): కేరళం మాజీ ముఖ్యమంత్రి, సీపీఐ(ఎం) పొలిట్ బ్యూరో సభ్యులు పినరయి విజయన్ ఇంట్లో ఈడీ సోదాలు బీజేపీ చేయిస్తున్న రాజకీయ దాడేనని సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు విజయరాఘవన్ విమర్శించారు. ప్రశ్నించే వ్యక్తులే టార్గెట్‌గా దాడులు చేయిస్తూ కేంద్ర దర్యాప్తు సంస్థలను మోడీ సర్కారు దుర్వినియోగం చేయడాన్ని తప్పుబట్టారు. ఈ మేరకు బుధవారం హైదరాబాద్‌లోని ఎంబీభవన్(సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యాలయం) లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సీపీఐ(ఎం) పొలిట్ బ్యూరో సభ్యులు విజయరాఘవన్, పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు బీవీ.రాఘవులు, రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ, కేంద్ర కమిటీ సభ్యులు జ్యోతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా విజయరాఘవన్ మాట్లాడుతూ..ఆర్థిక వ్యవహారాలకు సంబంధించి సీపీఐ (ఎం) నేతలపై ఒక్క కేసు కూడా లేదని నొక్కి చెప్పారు. సీపీఐ(ఎం) విలువలతో కూడిన నీతివంతమైన పార్టీ అని అన్నారు. కార్పొరేట్ సంస్థల నుంచి ఇతర పార్టీల మాదిరిగా ఎన్నికల బ్రాండ్లు సేకరించలేదన్నారు. కేరళంలోని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలోని మంత్రులపై ఆర్థిక వ్యవహారాలకు సంబంధించిన కేసులున్నాయని గుర్తుచేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం సీపీఐ(ఎం) నేతలను టార్గెట్ చేసి కేంద్ర దర్యాప్తు సంస్థలతో రాజకీయ దాడి చేయిస్తున్నదని విమర్శించారు. ఈ విషయంపై ప్రజలను సమీకరించి రాజకీయ, న్యాయ పోరాటాలు చేయనున్నట్టు ప్రకటించారు. విజయన్‌పై ఈడీ దాడులను నిరసిస్తూ వేలాది మంది ప్రజలు రోడ్లెక్కి నిరసనలు తెలుపుతున్నారన్నారు. మోడీ పాలనలో ఆర్థిక వ్యవస్థ గాడితప్పిందని విమర్శించారు. రూపాయి విలువ 12 శాతం మేర పడిపోయిందన్నారు. ప్రతిరోజూ పెరుగుతున్న పెట్రోల్, డీజిల్ ధరలతో ప్రజలపై తీవ్రభారం పడుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. అదే సమయంలో దీన్ని అడ్డుపెట్టుకుని ఆయిల్ కంపెనీలు పెద్ద ఎత్తున లాభాలు గడిస్తున్న తీరును వివరించారు. ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయిల్ యుద్ధం జరుగుతున్న తరుణంలో ఆయిల్ నిల్వలను తగిన ఉంచుకోవడంలో కేంద్రం విఫలమైందన్నారు. దేశ రాజధానిలో కూడా మల్టీనేషనల్ కంపెనీల్లో కనీస వేతనాలు అమలు కావడం లేదని ఎత్తిచూపారు. రూ.10 వేలు, రూ.12 వేల జీతంతో ఎలా బతకాలో పాలకులు చెప్పాలని ప్రశ్నించారు. నరేగా చట్టాన్ని క్రమంగా నిర్వీర్యం చేస్తున్న క్రమాన్ని, రాష్ట్రాలపై మోపుతున్న భారాల గురించి వివరించారు. పనిదినాల సంఖ్యను పెంచుతామని కేంద్రం చెబుతుండగా.. క్ష?త్రస్థాయిలో ఉపాధి కూలీల పేర్లు పెద్ద ఎత్తున తొలగించబడుతున్నాయని విడమర్చి చెప్పారు. సీపీఐ(ఎం) టార్గెట్‌గా బీజేపీ చేస్తున్న దాడులను తిప్పికొడతామనీ, పేదల పక్ష?న ముందుండి పోరాడుతామని ప్రకటించారు.

బీవీ.రాఘవులు మాట్లాడుతూ...ఐదు రాష్ట్రాల ఎన్నికలు ముగిసిన తర్వాత ప్రతిపక్ష?లపై మోడీ సర్కారు దాడులను తీవ్రం చేసిందని విమర్శించారు. తమిళనాడులో గవర్నర్‌ను అడ్డంపెట్టుకుని విజయ్ సర్కారు ప్రమాణ స్వీకారం చేయకుండా శతవిధాలుగా అడ్డుకున్నతీరును ఎండగట్టారు. కాక్రోచ్ జనతాపార్టీ వెబ్‌సైట్‌ను, ఎక్స్ ఖాతాలను మూసేయించడాన్ని తప్పుబట్టారు. కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించే గొంతుకలపై నేరుగా దాడులు జరుగుతుండటం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతిపక్ష?లను, ప్రశ్నించే మీడియాను సమహించలేని స్థితిలో బీజేపీ ఉందని విమర్శించారు. ప్రజాస్వామిక, లౌకిక, విశాల దృక్పథం ఉన్న శక్తులను కలుపుకుని పోరాటాలు చేస్తామని ప్రకటించారు. ఇరాన్‌పై ఇజ్రాయిల్, అమెరికా చేస్తున్న దాడులను మోడీ సర్కారు సమర్థించడాన్ని తప్పుబట్టారు. ట్రంప్ సర్కారుకు దాసోహమై అలీన విధానాన్ని తుంగలో తొక్కిందని విమర్శించారు. ఫలితంగా నేడు ఇండియా జీడీపీ 1.15 శాతం మేర పడిపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. రష్యా, ఇరాన్ నుంచి తక్కువ ధరలో చమురు వచ్చే అవకాశమున్నా అమెరికా ఒత్తిడితో అమెరికా, వెనిజులా నుంచి ఆయిల్‌ను కొనుగోలు చేయడాన్ని తప్పుబట్టారు. సామ్రాజ్య వాద విస్తరణ కాంక్ష?తో క్యూబా అధ్యక్ష?్నలు రౌల్ కాస్ట్రోపై యూఎస్‌లోని ఫ్లోరిడా కోర్టు యావజ్జీవ కారాగార శిక్ష? విధించేలా చేసి అతన్ని మధురో మాదిరిగా కిడ్నాప్ చేసేందుకు అమెరికా ప్రయత్నిస్తోందని విమర్శించారు.

### విద్యా, వైద్య రంగాలు ప్రభుత్వ ఆధీనంలో ఉండాలి

జాన్‌వెస్లీ మాట్లాడుతూ విద్యా, వైద్య రంగాలను పూర్తిగా ప్రభుత్వం ఆధీనంలోకి తీసుకుని అందరికీ ఉచిత విద్య, వైద్యం అందేలా చూడాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ డిమాండ్ చేశారు. కార్పొరేట్ ఆస్పత్రులు, విద్యాసంస్థల్లో జరుగుతున్న దోపిడీని ఎండగట్టారు. రాష్ట్రంలో ఫీజుల నియంత్రణ చట్టం తేవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో మౌలిక వసతులు కల్పించాలనీ, టీచింగ్, నాన్‌టీచింగ్ పోస్టులను భర్తీ చేయాలని కోరారు. రాష్ట్ర ఆవిర్భావదినోత్సం సందర్భంగా జూన్ రెండో తేదీన నోటిఫికేషన్లు విడుదల చేసి ఉద్యోగాలను భర్తీ చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రొఫెసర్ నాగేశ్వర్‌పై ఏపీలో నమోదైన కేసులను ఉపసంహరించుకునేలా చంద్రబాబు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. నాగేశ్వర్‌ను అరెస్టు చేస్తే తీవ్ర పరిణామాలుంటాయని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాల అమలు కోసం పోరాటాలు చేస్తామని ప్రకటించారు.

వాయిస్ ఆఫ్ ప్రజలు
VOICE OF PRAJALU
ప్రజల గొంతుక - నిజం కోసం..
హైదరాబాద్
గురువారం 28 మే 2026

# భారతీయ సమాజంలో అస్థిరత సృష్టించేందుకు అరాచక రాజకీయాలకు పాల్పడుతున్న బీఆర్ఎస్, కాంగ్రెస్

## కేంద్రమంత్రి కిషన్ రెడ్డి...



సికింద్రాబాద్, మే 27 (వాయిస్ టుడే ప్రతినిధి): బీఆర్ఎస్ నాయకుడు బహిరంగ వేదికపై మిలిటెంట్ యాక్టివిటీ చేయండి, సింగరేణి భవనాలు కాలబెట్టండి, రైల్వే పట్టాలు కోయండి అంటూ చేసిన వ్యాఖ్యలు అత్యంత ప్రమాదకరమైనవనీ, బాధ్యతారాహిత్యమైనవనీ, ప్రజాస్వామ్య వ్యతిరేకమైనవనీ కేంద్ర మంత్రి జీ కిషన్ రెడ్డి అభివర్ణించారు. రాజకీయాల్లో ప్రజల సమస్యలపై ప్రజాస్వామ్యబద్ధంగా పోరాడాల్సింది పోయి, యువతను హింస, విధ్వంసం, చట్టవ్యతిరేక కార్యకలాపాల వైపు ప్రేరేపించడం బీఆర్ఎస్ అసలు రాజకీయ స్వభావాన్ని బయటపెట్టిందన్నారు. ఈ మేరకు బుధవారం కేంద్రం మృతి కిషన్ రెడ్డి ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రజాస్వామ్యంలో ప్రభుత్వ నిర్ణయాలను వ్యతిరేకించే హక్కు, విమర్శించే హక్కు అందరికీ ఉందనీ, ఏ విమర్శ అయినా నిర్మాణాత్మకంగా, చట్టానికి లోబడి ఉండాలన్నారు. కానీ ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేయాలని బహిరంగంగా పిలుపునివ్వడం చట్టవ్యతిరేక చర్య అని, తెలంగాణ ప్రజల చెమటతో నిర్మించిన సింగరేణి వంటి సంస్థలను కాలబెట్టాలని చెప్పడమంటే.. తెలంగాణ ప్రజలను అగౌరవపరచడమే, తెలంగాణ ఆర్థిక వ్యవస్థపై దాడిచేయడమేనని అన్నారు.

'ముందు కాలబెట్టు.. తర్వాత డబ్బులు వస్తాయి' అని బీఆర్ఎస్ నాయకుడు మాట్లాడటం ఆందోళనకరమన్నారు. ఇవి కేవలం రాజకీయ వ్యాఖ్యలు మాత్రమే కాదు, చట్టవ్యతిరేక చర్యలను బహిరంగంగా ప్రేరేపించడమేననీ, ప్రభుత్వ ఆస్తుల విధ్వంసం, రైల్వే లైన్ల ధ్వంసం వంటి చర్యలు, ప్రజల ప్రాణాలకు, దేశ భద్రతకు ముప్పు కలిగిస్తాయి. ఇలాంటి అపరిపక్వ వ్యాఖ్యలపై ప్రభుత్వం వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలనీ సూచించారు. అధికారాన్ని కోల్పోయిన తర్వాత బీఆర్ఎస్ లో అసహనం రోజురోజుకూ పెరిగిపోతోందనీ, వరుస ఎన్నికల్లో ప్రజలు వీరి అవినీతి, కుటుంబ రాజకీయాలను ఛీత్కరించుకుంటున్నారనీ, దీంతో సమాజంలో హింస, భయాందోళనలు, అరాచక వాతావరణం సృష్టించి రాజకీయ ప్రాధాన్యం పొందాలని బీఆర్ఎస్ ప్రయత్నిస్తోందనీ చెప్పారు.

ఇదొక్క బీఆర్ఎస్ సమస్య మాత్రమే కాదు, జాతీయ రాజకీయాల్లో కాంగ్రెస్ కూడా.. ఇలాగే రెచ్చగొట్టే రాజకీయాలకు కేంద్రబిందువుగా మారిందన్నారు. కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ అనేక సందర్భాల్లో ప్రధాని నరేంద్రమోదీ పట్ల, దేశ రాజ్యాంగ వ్యవస్థల పట్ల, పార్లమెంట్, ఎన్నికల సంఘం, న్యాయవ్యవస్థల పట్ల అవమానకరంగా మాట్లాడారనీ చెప్పారు. తిరుగుబాటు చేయడం, నేపాల్ లాగా భారత్ లో విధ్వంసం సృష్టించండి అని పిలుపునిస్తూ.. ప్రజల్లో అనుమానాలు, అసహనం, అస్థిరత పెంచే విధంగా వ్యవహరించడం కాంగ్రెస్ పార్టీ, రాహుల్ గాంధీలో నెలకొన్న నిరాశ, నిస్పృహలకు, అరాచకత్వానికి అద్దంపడుతుందన్నారు. విదేశాలకు వెళ్లి.. భారత వ్యతిరేక ప్రసంగాలు ఇచ్చారనీ, మణిపూర్ కు వెళ్లి రెచ్చగొట్టేలా మాట్లాడారనీ, కుల, మత, ప్రాంతీయ విద్వేషాలను ప్రేరేపించే విధంగా వ్యవహరిస్తారన్నారు. అధికారంలో ఉన్నన్ని రోజులు దేశంలో మతపరమైన అల్లర్లకు కారణమైన కాంగ్రెస్ పార్టీ.. ఇప్పుడు దేశంలో శాంతి నెలకొంటుండటం, ప్రజలు సామరస్య పూర్వకంగా వ్యవహరిస్తుండటాన్ని చూసి జీర్ణించుకోలేకపోతోంది.

మన తెలంగాణ రాష్ట్రంలో నూ బీఆర్ఎస్, కాంగ్రెస్ రెండు పార్టీలూ తమ రాజకీయ పబ్బం గడుపుకోవడానికి ప్రజలను రెచ్చగొడుతూ, సమాజంలో అశాంతి సృష్టించే రాజకీయాలను పెంచి పోషిస్తున్నాయి. ఇలాంటి పార్టీలనుంచి అభివృద్ధి రాజకీయాలు ఆశించడం వృథా అనే విషయాన్ని ఈ వరుస ఘటనలు మరోసారి రుజువు చేస్తున్నాయనీ చెప్పారు. తెలంగాణలో హింసా రాజకీయాలకు స్థానం లేదు. ప్రజాస్వామ్యంలో పోరాటం చేయాలంటే చట్టబద్ధ మార్గాల్లో చేయాలి. కానీ యువతను 'మిలిటెంట్ యాక్టివిటీ' పేరుతో రెచ్చగొట్టడం అత్యంత ప్రమాదకరం. ఇది సమాజాన్ని అశాంతి వైపు నెట్టే కుట్ర అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

తెలంగాణ ప్రజలు.. హింస, విధ్వంసం, అరాచక రాజకీయాలకు దూరంగా ఉంటూ.. అభివృద్ధి, ఉపాధి, పెట్టుబడులు, శాంతిభద్రతలను కోరుకుంటున్నారు, అందుకు ప్రజలు ఇలాంటి బాధ్యతారాహిత్య నాయకులను, సమాజంలో అశాంతి సృష్టించే పార్టీలను తిరస్కరించాలనీ సూచించారు. ప్రజాస్వామ్యాన్ని బలహీనపరిచే, యువతను తప్పుదోవ పట్టించే, దేశ ఆస్తుల విధ్వంసాన్ని ప్రోత్సహించే రాజకీయాలకు తెలంగాణ సమాజంలో స్థానం లేదని ప్రజలే బలంగా చెప్పాల్సిన సమయం వచ్చిందన్నారు. భారతీయ జనతా పార్టీ తెలంగాణలో శాంతి, అభివృద్ధి, బాధ్యతాయుత రాజకీయాల కోసం కట్టుబడి పనిచేస్తుందనీ, తెలంగాణను మళ్లీ అశాంతి, విధ్వంసం, హింస వైపు నెట్టే ప్రతి ప్రయత్నాన్ని తీవ్రంగా ఎదుర్కొంటుందన్నారు.

# గాంధీ ఆసుపత్రిలో ఎబోలా నోడల్ కేంద్రం

**10 బెడ్ల ప్రత్యేక ఐసోలేషన్ వార్డు...**

**ఎబోలా అనుమానిత కేసులపై నిరంతరం నిఘా...**

**సూపరింటెండెంట్ డాక్టర్ ఎన్. వాణి...**

సికింద్రాబాద్, మే 27 వాయిస్ టుడే ప్రతినిధి): ఎబోలా వైరస్ బాధితులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు సికింద్రాబాద్ గాంధీ ఆసుపత్రి సిద్ధం అయింది. ఎబోలా నోడల్ కేంద్రంగా మెయిన్ బిల్డింగ్ మూడవ అంతస్తులో 10 పడకలతో కూడిన ప్రత్యేక ఐసోలేషన్ వార్డును ఏర్పాటు చేసినట్లు ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఎన్. వాణి బుధవారం ఒక ప్రకటనలో తెలిపింది. ఎబోలా వైరస్ లక్షణాలతో బాధపడుతున్న వ్యక్తులను వెంటనే ఈ ప్రత్యేక ఐసోలేషన్ వార్డులో చేర్చుకుని, వారికి అత్యంత ప్రతిష్టాత్మకంగా వైద్య సేవలు అందిస్తామని ఆమె పేర్కొన్నారు. ఈ ప్రత్యేక విభాగానికి నోడల్ ఆఫీసర్‌గా జనరల్ మెడిసిన్ విభాగం హెచ్ఓడీ డాక్టర్ సునీల్ కుమార్‌ను నియమించినట్లు సూపరింటెండెంట్ వివరించారు. ఎబోలా అనుమానిత కేసులపై నిరంతరం నిఘా ఉంచుతామని, రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల మందులు, వైద్య పరికరాలను అందుబాటులో ఉంచినట్లు ఆసుపత్రి వర్గాలు తెలిపాయి.



# ట్రాఫిక్‌లో అంబులెన్స్ చిక్కుకుని వృద్ధుడి మృతి

**రోడ్లపై ఇష్టాను రీతిలో పార్కింగ్...**

సికింద్రాబాద్, మే 27 (వాయిస్ టుడే ప్రతినిధి): నగరంలోని ప్రధాన రహదారులలో వాహనాలు అడ్డగోలుగా పార్కింగ్ వల్ల, అంబులెన్స్ సైరన్ మోగుతున్నా పట్టించుకోని వాహనదారుల కారణంగా, ఒక నిండు ప్రాణం బలయిన ఘటన బోయిన్పల్లిలో చోటుచేసుకుంది. బోయిన్‌పల్లి మార్కెట్ ప్రధాన రహదారిపై వాహనాలు అస్తవ్యస్తంగా నిలిచిపోవడంతో, అత్యవసర స్థితిలో ఉన్న ఓ రోగికి సకాలంలో వైద్యం అందక అంబులెన్స్ లోనే కన్నుమూశారు. ఈ హృదయ విదారక ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. బాధితుడి కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. అంబేద్కర్ నగర్‌కు చెందిన పోచయ్య అనే వృద్ధుడు హఠాత్తుగా గుండె సంబంధిత సమస్యతో తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు. దీంతో ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు మంగళవారం రాత్రి తక్షణమే అతడిని ఆసుపత్రికి తరలించేందుకు అంబులెన్స్‌ను ఆశ్రయించారు. అయితే, అంబులెన్స్ బోయిన్‌పల్లి మార్కెట్ ఎదురుగా ఉన్న ప్రధాన రహదారిపైకి రాగానే అక్కడ వాహనాలు రోడ్డుకు ఇరువైపులా అడ్డదిడ్డంగా పార్క్ చేసి ఉండటంతో భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. సైరన్ మోగుతున్నా, ముందుకు వెళ్లేందుకు కనీసం దారి లేకపోవడంతో ఆ అంబులెన్స్ దాదాపు గంటసేపు అక్కడే నిలిచిపోయింది. సమయం గడుస్తున్న కొద్దీ పోచయ్య పరిస్థితి విషమించింది. చివరకు సరైన సమయానికి ఆసుపత్రికి చేరుకోలేకపోవడంతో ఆయన అంబులెన్స్‌లోనే గుండెపోటుతో తుదిశ్వాస విడిచారు. రోడ్డుపై వాహనాల క్రమబద్ధీకరణ లేకపోవడం వల్లే తమ కళ్లెదుటే మనిషి ప్రాణం పోయిందని కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరయ్యారు. ఈ దారుణ ఘటనతో ఆగ్రహోదగ్రులైన కుటుంబ సభ్యులు, బంధువులు, స్థానికులు పెద్ద ఎత్తున రాత్రి బోయిన్‌పల్లి ప్రధాన రహదారిపై బైఠాయించి రాస్తారోకో చేపట్టారు. నిత్యం రద్దీగా ఉండే మార్కెట్ రోడ్డులో అత్యవసర వాహనాలకు సైతం దారి లేకుండా వాహనాలను ఇష్టారాజ్యంగా నిలపడంపై వారు తీవ్ర ఆవేదన, నిరసన వ్యక్తం చేశారు. సమాచారం అందుకున్న తిరుమలగిరి పోలీసు సిబ్బందితో పాటు బోయిన్‌పల్లి సీఐ తిరుపతి రాజ్ వెంటనే తన సిబ్బందితో కలిసి సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ఆందోళనకారులతో మాట్లాడి, భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చి వారిని సముదాయించి పంపించారు.

# మూసాపేట ఉడిపి హోటల్‌లో బొద్దింకలు, ఈగలు

**సీజ్ చేసిన అధికారులు**

హైదరాబాద్, మే 27 (వాయిస్ టుడే ప్రతినిధి): సీఎంసీ ఆహార భద్రతా బృందాలు మూసాపేటలోని ఉడుపి ఉపహార్ హోటల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించాయి. ఈ తనిఖీల్లో వంటగదిలో బొద్దింకలు, ఈగలు ఉండటం, డ్రైనేజీ జామ్ కావడం, వండిన బిర్యానీ, మంచూరియా, పిండి పదార్థాలను ఫ్రీజర్లో అపరిశుభ్రంగా నిల్వ ఉంచడంపై అధికారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గడువు ముగిసిన ఫుడ్ లైసెన్స్తో హోటల్ నడుపుతుండటంతో అధికారులు ఆ ప్రాంగణాన్ని తక్షణమే సీజ్ చేశారు.



# వరంగల్ టెక్స్‌టైల్ పార్క్‌ను ఆదుకుంటాలి

**రుణ సమస్యలను పరిష్కరిస్తా..**

**మీరే ఒక ప్రతినిధి బృందంగా ఏర్పడండి**

**ఢిల్లీలో కేంద్ర పెద్దలను కలిపిస్తా**

**టెక్స్ టైల్ వ్యాపారులకు కేంద్ర మంత్రి బండి సంజయ్ భరోసా..**

కాజీపేట,వాయిస్ టుడే: వరంగల్ టెక్స్‌టైల్ పార్క్ లో పనిచేస్తున్న వస్త్ర ఉత్పత్తి దారులను ఆదుకునేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ భరోసా ఇచ్చారు. కేంద్ర ప్రభుత్వం నుండి ఏఏ పథకాలకు అర్హులో గుర్తించి సాయం చేస్తామన్నారు. రుణ విముక్తులను చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామన్నారు. తక్షణమే ఒక ప్రతినిధి బృందంగా ఏర్పడి ప్రతిపాదనలు రూపొందిస్తే కేంద్ర పెద్దల వద్దకు తీసుకెళతానని భరోసా ఇచ్చారు. బుధవారం రాత్రి హన్మకొండ జిల్లా మడికొండ టెక్స్‌టైల్ పార్కును స్థానిక బీజేపీ నాయకులతో కలిసి కేంద్ర మంత్రి సందర్శించారు. కాకతీయ పరస్పర పొదుపు సహకార సమితి నాయకులతో సమావేశమైన మంత్రి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. "టెక్స్‌టైల్ పార్క్ విస్తీర్ణం 65 ఎకరాలు,మొత్తం ప్లాట్లు 364,నడుస్తున్న పరిశ్రమలు 164,ప్రత్యక్ష ఉపాధి పొందుతున్న పద్మశాలి కుటుంబాలు పదివేలు" అని ఆయా నాయకులు వివరించారు. కెనరా బ్యాంకు ద్వారా రుణాలు తీసుకున్నామని కోవిడ్ టైం లో ఇబ్బందులు వచ్చాయన్నారు. బ్యాంకు సైతం పూర్తి స్థాయిలో రుణాలు ఇవ్వకుండా జువీ× చెల్లించాలని ఒత్తిడి తెచ్చిందన్నారు. కేంద్రం నుండి అందిన సాయాన్ని కూడా బ్యాంకు అధికారులు వడ్డీ కింద జమ చేసుకున్నారని వాపోయారు. ఈ పరిశ్రమపై 10 వేల మంది ఆధారపడ్డారని,తక్షణమే ఆదుకోవాలని కోరారు. ఖాయిలా పరిశ్రమగా గుర్తించి సాయం చేయాలని కోరారు. సానుకులంగా స్పందించిన కేంద్ర మంత్రి పై విధంగా స్పందించారు.

# అల్లుడి హోటల్ నిర్మాణం కోసం ఆలయ భూమి కేటాయించే కుట్ర

**"హనుమాన్ భక్తుల మనోభావాలతో ఆటలాడొద్దు"**

**ఎమ్మెల్యే నాయిని తన చరిత్రను గుర్తు చేసుకోవాలి**

**డైవర్షన్ రాజకీయాలు మానుకోవాలి**

**ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డిపై వినయ్ భాస్కర్ తీవ్ర విమర్శలు**



హనుమకొండ,వాయిస్ టుడే: పశ్చిమనియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తన అల్లుడి హోటల్ నిర్మాణం కోసం కాజీపేట మండలం న్యూ శాయంపేటలోని శ్రీ భక్తాంజనేయ స్వామి ఆలయ భూమిని కేటాయించే కుట్ర జరుగుతోందని ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, హనుమకొండ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ ఆరోపించారు. హనుమకొండ జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే తనపై చేస్తున్న వ్యక్తిగత విమర్శలను ఖండించారు. "ఎవరో ఏదో మాట్లాడితే నాకు సంబంధం లేదని,నేను ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రశ్నిస్తున్నాను అని అన్నారు. ప్రజల తరపున,హనుమాన్ భక్తుల తరపున ఆలయ స్థలాన్ని ఆలయానికే కేటాయించాలని అడిగానని.. దానికి సమాధానం చెప్పకుండా వ్యక్తిగత విమర్శలకు దిగడం దురదృష్టకరం" అని మండిపడ్డారు. తాను ఒక భక్తునిగా హనుమాన్ ఆలయానికి వెళ్లానని,భక్తుల మనోభావాలను గౌరవించాలని మాత్రమే కోరానని చెప్పారు. "నా డిమాండ్ పూర్తిగా ప్రజల తరపున,భక్తుల తరపున చేసిందని.. కానీ దానికి సమాధానం ఇవ్వకుండా నాపై చిల్లర స్థాయి విమర్శలు చేస్తున్నారు" అంటూ అసహనం వ్యక్తం చేశారు. అధికారం ఉన్నా లేకపోయినా ప్రజల కోసం పనిచేస్తానని, ప్రజా పక్షాన ఎప్పటికీ పోరాడుతానని వినయ్ భాస్కర్ స్పష్టం చేశారు. "పదవి ఉన్నా లేకపోయినా ప్రజల కోసం నిలబడతానని,దేవాలయ భూముల పరిరక్షణ కోసం చివరివరకు పోరాటం చేస్తా" అని పేర్కొన్నారు. ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తన గత చరిత్రను గుర్తు చేసుకోవాలని వినయ్ భాస్కర్ వ్యాఖ్యానించారు. స్వర్గీయ ఎన్టీఆర్ హయాంలో మద్యపాన నిషేధం సమయంలో జరిగిన కొన్ని ఘటనలను ప్రస్తావిస్తూ తీవ్ర ఆరోపణలు చేశారు. "నీ గతం,నీ చరిత్ర ప్రజలకు తెలుసు. ప్రజలు అధికారం ఇచ్చింది సేవ చేయడానికి,వ్యక్తిగత కక్షలు తీర్చుకోవడానికి కాదు" అని అన్నారు. హనుమాన్ విగ్రహం ఏర్పాటు చేసిన వారిపై కేసులు నమోదు చేసిన పోలీసులు,విగ్రహాన్ని కూల్చిన వారిపై ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. ఈ వ్యవహారంలో ప్రభుత్వం ద్వంద్వ వైఖరి అవలంబిస్తోందని ఆరోపించారు. "డైవర్షన్ పాలిటిక్స్ చేస్తూ అసలు సమస్యలను మర్చిపించే ప్రయత్నం చేస్తున్నారని, హనుమాన్ భక్తుల ఆగ్రహాన్ని తక్కువ అంచనా వేయొద్దని హెచ్చరించారు. మళ్లీ నాపై చిల్లర ఆరోపణలు చేస్తే తగిన విధంగా సమాధానం ఇస్తా" అని వినయ్ భాస్కర్ తెలియజేశారు. ఈ విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, హనుమాన్ భక్తులు పాల్గొన్నారు.



# టి.టిడిపి ఆధ్వర్యంలో డిజిటల్ మహానాడు

**ముఖ్య అతిథిగా హాజరైన మాజీ ఎమ్మెల్యే పుల్లయ్య**

**పాల్గొన్న రాష్ట్ర నేతలు,జిల్లా నాయకులు,కార్యకర్తలు**

కాజీపేట,వాయిస్ టుడే: తెలుగు దేశం పార్టీ ఆవిర్భావం సందర్భంగా జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు,ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు ఆదేశాల మేరకు తెలంగాణలోని అన్ని జిల్లాల్లో వర్చువల్ గా 44వ మహానాడు వేడుకలు డిజిటల్ పద్దతిలో ప్రారంభించారు. మే 27,28 తేదీలలో తెలంగాణ రాష్ట్ర టీడీపీ కమిటీ నిర్వహిస్తున్న జాతీయ డిజిటల్ మహానాడును పురస్కరించు కొని హనుమకొండ జిల్లాలో వరంగల్ పార్లమెంట్ కో కన్వీనర్ పుట్టా రజినీకాంత్ ఆధ్వర్యంలో జూమ్ మీటింగ్ సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే బండి పుల్లయ్య,చంద్రబాబు సేన జాతీయ అధ్యక్షులు చెన్నోజు రఘుబాబు లు హాజరయ్యారు. ఈ సందర్భంగా కాజీపేట చౌరస్తాలో పార్టీ జెండా ఆవిష్కరణ చేసిన అనంతరం ఫాతిమామాత నగర్ పాస్టరల్ ట్రైనింగ్ సెంటర్ కమ్యూనిటీ హాల్ లో టిడిపి వ్యవస్థాపక అధ్యక్షులు,దివంగత ముఖ్యమంత్రి విగ్రహానికి పూలమాలలు వేసి వర్చువల్ గా మహానాడు ప్రారంభించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి మాజీ ఎమ్మెల్యే బండి పుల్లయ్య మాట్లాడుతూ తెలుగు దేశం పార్టీ వ్యవస్థాపకులు, దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 1982 మార్చి 29న పార్టీని స్థాపించి తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిచెప్పారని కొనియాడారు. ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత పట్వారి వ్యవస్థ రద్దు,మండల వ్యవస్థ ఏర్పాటు,మహిళలకు ఆస్తి హక్కులు,పేదలకు ఇళ్లు,బీసీ,ఎస్సీ,ఎస్టీల సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశారని గుర్తుచేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించిన ఘనత కూడా ఎన్టీఆర్‌కే దక్కుతుందని పేర్కొన్నారు.

అనంతరం చంద్రబాబు నాయుడు పాలనలో ఐటీ రంగాన్ని అభివృద్ధి చేసి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించారని నాయకులు తెలిపారు. ప్రస్తుతం యువ నాయకుడు నారా లోకేష్ యువత ఆశయాలకు అనుగుణంగా ముందుకు సాగుతున్నారని అన్నారు. ఉదయం 9.30నిమిషాలకు ప్రారంభమైన మహానాడు మొదటిరోజు కార్యక్రమం సాయంత్రం 5:30గంటల వరకు సాగింది. గురువారం తో రెండురోజుల మహానాడు ముగుస్తుందని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాజీ కార్పొరేటర్ బర్ల యాకూబ్,ముంజా వెంకట్రాజ్యం గౌడ్,మహేందర్,కొంగర ప్రభాకర్,లావుడ్యా రాజేందర్, కాగితాల జయశంకర్,హరి,దాస్యం సురేష్,ఏలుగు వెంకటేశ్వర్లు,మహీరున్నీస్సా బేగం,పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు

## తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ ఆధ్వర్యంలో స్మరణ కార్యక్రమం



హైదరాబాద్, మే 28 (వాయిస్ టుడే): భారత తొలి ప్రధానమంత్రి, స్వాతంత్ర్య సమరయోధుడు, ఆధునిక భారత నిర్మాణ శిల్పి మరియు అఖిల భారత కాంగ్రెస్ సేవాదళ్ తొలి అధ్యక్షుడు జవహర్‌లాల్ నెహ్రూ వర్ధంతి సందర్భంగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షుడు మిద్దెల జితేందర్ ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మిద్దెల జితేందర్ మాట్లాడుతూ, దేశ స్వాతంత్ర్యం అనంతరం భారతదేశాన్ని శాస్త్ర సాంకేతిక, విద్యా, వ్యవసాయ రంగాల్లో ముందుకు నడిపించిన మహానేత పండిట్ నెహ్రూ అని కొనియాడారు. ప్రజాస్వామ్య విలువలను బలపరచి, భారతదేశాన్ని ప్రపంచ దేశాల ముందున్న గౌరవప్రదమైన స్థానంలో నిలిపిన దూరదృష్టి నాయకుడు నెహ్రూ అని పేర్కొన్నారు. దేశ యువత, విద్యార్థుల భవిష్యత్తు కోసం ఐఐటీలు, ఐఐఎంలు, భారీ పరిశ్రమలు, ఆనకట్టలు, శాస్త్రీయ పరిశోధనా సంస్థలను స్థాపించి ఆధునిక భారత నిర్మాణానికి బలమైన పునాది వేసిన నాయకుడు నెహ్రూ అని తెలిపారు. దేశ సమగ్రత, లౌకికవాదం, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన కృషి ఎప్పటికీ చిరస్మరణీయమని అన్నారు.

అఖిల భారత కాంగ్రెస్ సేవాదళ్ తొలి అధ్యక్షుడిగా సేవాదళ్ కార్యకర్తలకు దేశభక్తి, క్రమశిక్షణ, సేవాభావాన్ని అలవర్చిన మహోన్నత నాయకుడు నెహ్రూ అని గుర్తుచేశారు. ఆయన ఆశయ సాధన కోసం కాంగ్రెస్ సేవాదళ్ కార్యకర్తలు ప్రజాసేవలో ముందుండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సేవాదళ్ నాయకులు, కార్యకర్తలు, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

# అభివృద్ధి కోసం పార్టీల ఎజెండాలు పక్కన పెట్టాలి

**కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్**

**చొప్పదండి నియోజకవర్గమే నిదర్శనం**

**7 ఏళ్లలో కరీంనగర్ పార్లమెంట్‌కు రూ.20 వేల కోట్లు తెచ్చిన**

**చొప్పదండి మండలం ఆర్నకొండలో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ వెల్లడి**

**50 కోట్ల రూపాయల అంచనతో**

**రోడ్డు విస్తరణ పనులకు ప్రారంభోత్సవం**

**కాంగ్రెస్ ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, పలువురు కాంగ్రెస్ నేతల హాజరు**



చొప్పదండి,మే 27(వాయిస్ టుడే): కలిసి పనిచేస్తే అభివృద్ధి ఏ విధంగా సాధ్యమో చొప్పదండి నియోజకవర్గమే నిదర్శనం అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. రాజకీయాలను పక్కనపెట్టి నమ్మి ఓట్లేసిన ప్రజల కోసం కలిసి పనిచేయడంవల్ల చొప్పదండికి పెద్ద ఎత్తున నిధులు వస్తున్నాయి. అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయి.అందులో భాగంగానే రూ.50 కోట్లతో ఆర్నకొండ మల్యాల డబుల్ రోడ్డు విస్తరణ పనులనుప్రారంభించుకోగలుగుతున్నాం అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు.చొప్పదండి మండలం ఆర్నకొండ విచ్చేసిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ఆర్నకొండ నుండి మల్యాల వరకు 35 కి.మీల మేరకు డబుల్ రోడ్డు విస్తరణ పనులను ప్రారంభించారు.స్థానిక ఎమ్మెల్యే,డీసీసీ అధ్యక్షులు మేడిపల్లి సత్యం,కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్,డిప్యూటీ మేయర్ కొలగాని శ్రీనివాస్,సుడా ఛైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డితో కలిసి కేంద్ర మంత్రి ఈ పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ కలిసి పనిచేస్తే అభివృద్ధి ఏ విధంగా సాధ్యమో చొప్పదండి నియోజకవర్గమే నిదర్శనం. రాజకీయాలను పక్కనపెట్టి నమ్మి ఓట్లేసిన ప్రజల కోసం కలిసి పనిచేయడంవల్ల చొప్పదండికి పెద్ద ఎత్తున నిధులు వస్తున్నాయి. అభివృద్ధి చేస్తున్నాం. అందులో భాగంగా చొప్పదండి మండలం అర్నకొండ గ్రామం నుండి గోపాల్ రావు మీదుగా మల్యాల వరకు మొత్తం 35 కి.మీల మేరకు సింగిల్ రోడ్డును డబుల్ లేన్ రోడ్డుగా విస్తరించే పనులకు ఈరోజు శ్రీకారం చుట్టడం చాలా సంతోషంగా ఉంది. మొత్తం 50 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో ఈ రోడ్డును విస్తరించబోతున్నాం.కేంద్ర ప్రభుత్వానికి సంబంధించి సిఆర్ఐ ఎఫ్ నిధులతో ఈ పనులను చేపడుతున్నాం.ఈ రోడ్డు పనులు పూర్తయితే ఈ ప్రాంత ప్రజలకు ఎంతో మేలు జరుగుతుంది.ఈ చుట్టుపక్కల ఉన్న మండలాల వ్యవసాయ ఉత్పత్తుల రవాణాకు ఎంతో ఉపయోగపడుతుంది. అట్లాగే పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల నుండి కొండగట్టు ఆలయానికి వచ్చే భక్తులకు ఈ రోడ్డు అత్యంత సమీప మార్గం కాబోతోంది.ఈ రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా పలు చోట్ల కల్వర్టులను కూడా నిర్మించబోతున్నాం.అట్లాగే ఒక చోట మైనర్ బ్రిడ్జివిస్తరణ పనులను కూడా చేపడతాం.ఏడాదిలోపు ఈ రోడ్డు విస్తరణ పనులను పూర్తి చేసి వచ్చే ఏడాది ఏప్రిల్ నెలాఖరు నాటికి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని గడువు విధించాం. ఈ మేరకు కాంట్రాక్టర్ తో ఒప్పందం కుదిరింది.ఏ దేశమైనా,ఏ రాష్ట్రమైనా,ఏ జిల్లా,ఏ గ్రామమైనా బాగుపడాలంటే రవాణా సౌకర్యాలు బాగుంటేనే సాధ్యమవుతుంది. అందుకే నేను ఎంపీగా ఎన్నికైనప్పటి నుండి ఇప్పటి వరకు అత్యధిక ప్రాధాన్యత రోడ్ల నిర్మాణానికే ఇచ్చాను.గ్రామీణ ఉపాధి హామీ,ప్రధానమంత్రి సడక్ యోజన, సిఆర్ఐఎఫ్ కార్యక్రమాల నిధులతో పాటు జాతీయ రహదారుల విస్తరణ కోసమే ఎక్కువ నిధులు తీసుకొచ్చిన. గత 7 ఏళ్లలో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధి కోసం 20 వేల కోట్లకుపైగా కేంద్ర నిధులు తీసుకొస్తే, అందులో రోడ్ల నిర్మాణం కోసం 7 వేల కోట్ల రూపాయలకు పైగా నిధులు ఖర్చు చేసినం.2 వేల 147 కోట్లు నిధులతో కరీంనగర్–వరంగల్ నేషనల్ హైవే, 578 కోట్ల రూపాయలతో ఎల్కతుర్తి సిద్దిపేట నేషనల్ హైవే పనులు చేపట్టి శరవేగంగా పూర్తి చేయిస్తున్న. కరీంనగర్,జగిత్యాల ప్రజల చిరకాల వాంఛగా ఉన్న కరీంనగర్– జగిత్యాల రోడ్డు విస్తరణ పనుల విషయంలో రకరకాల కారణాలవల్ల కొంత జాప్యం జరిగింది.దాదాపు 2 వేల కోట్ల నిధులతో ఈ జాతీయ రహదారి పనులకు అతి త్వరలోనే శ్రీకారం చుట్టబోతున్నాం.సిఆర్ఐఎఫ్ నిధులను సైతం పెద్ద ఎత్తున కరీంనగర్ పార్లమెంట్ కు తీసుకొచ్చిన.గతంలో తెలంగాణ మొత్తానికి 800 కోట్ల సీఐఆర్ఎఫ్ నిధులు మంజూరైతే అందులో ఒక్క కరీంనగర్ పార్లమెంట్ కే 291 కోట్లు తీసుకొచ్చి 1341 కిలోమీటర్ల మేరకు కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో రోడ్లను నిర్మించినం.ఇప్పటి వరకు దాదాపు 400 కోట్లకుపైగా సీఐఆర్ఎఫ్ నిధులు తీసుకొచ్చిన. అట్లాగే జాతీయ ఉపాధి హామీ పథకం కింద (వచ్చే జులై 1 నుండి వీబీజీ రామ్ జీ స్కీంగా పేరు మారబోతోంది) ఇప్పటి వరకు దాదాపు 700 కోట్ల రూపాయల నిధులను మన పార్లమెంట్ పరిధిలో ఖర్చు చేసినం. గ్రామీణ సడక్ యోజన పథకం కింద దాదాపు 130 కోట్లు ఖర్చు చేసి రోడ్లు నిర్మించినం. మళ్లీ చెబుతున్నా, కరీంనగర్ పార్లమెంట్ అభివృద్ధి కోసం ఇంకా పెద్ద ఎత్తున నిధులు తీసుకొస్తా. గ్రామగ్రామాన,గల్లీగల్లీలో రోడ్లు వేయిస్తా.ప్రజల అభివృద్ధే నా లక్ష్యం. అందుకోసం రాజకీయాలకు అతీతంగా అందరిని కలుపుకుంటూ పార్లమెంట్ అభివృద్ధి కృషి చేస్తా. కాంగ్రెస్,బీఆర్ఎస్ అనే వివక్ష లేకుండా ఓటేసిన ప్రజల ఆకాంక్ష మేరకు చేయి చేయి కలుపుదాం. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గాన్ని దేశంలోనే మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుదాం. కలిసి రావాలని అన్ని పార్టీల ప్రజాప్రతినిధులను,నాయకులను కోరుతున్నా అన్నారు.

## బాలసదనం, వృద్ధాశ్రమం, ప్రభుత్వ కార్యాలయాల్లో ఆకస్మిక తనిఖీలు!

**– జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**



సుల్తానాబాద్ పెద్దపల్లి జిల్లా మే–27 వాయిస్ టుడే : మే ఇరవై తొమ్మిదిన ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు చేతుల మీదుగా బాల సదనం ప్రారంభానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు.సుల్తానాబాద్‌లోని బాలసదనం, వృద్ధాశ్రమం, తహసీల్దార్ కార్యాలయాలను జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష బుధవారం ఆకస్మికంగా పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, మే ఇరవై తొమ్మిదిన ప్రభుత్వ విప్ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు చేతుల మీదుగా బాలసదనం ప్రారంభోత్సవం నిర్వహించనున్న నేపథ్యంలో అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.బాలసదనం నిర్వహణ ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, చిన్నారులకు సౌకర్యవంతమైన భద్రమైన వాతావరణం కల్పించాలని కలెక్టర్ సూచించారు. అనంతరం వృద్ధాశ్రమాన్ని పరిశీలించిన కలెక్టర్ అక్కడి వసతులు, ఆహారం, పరిశుభ్రతపై వివరాలు తెలుసుకున్నారు. వృద్ధులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన సేవలు అందించాలని అధికారులకు సూచించారు.తదుపరి సుల్తానాబాద్ తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్, పెండింగ్‌లో ఉన్న భూ భారతి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. మీ సేవా ద్వారా వివిధ ధృవపత్రాల కోసం వచ్చే దరఖాస్తులను సకాలంలో స్క్రూటినీ పూర్తి చేసి ప్రజలకు వేగవంతమైన సేవలు అందించాలని సూచించారు. తహసీల్దార్ కార్యాలయంలో మధ్యవర్తులకు ఎలాంటి అవకాశం ఉండదని స్పష్టం చేసిన కలెక్టర్, ప్రజలు తమ సమస్యలను నేరుగా తహసీల్దార్ దృష్టికి తీసుకువెళ్లాలని తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాల లో పారదర్శకత, జవాబుదారీతనం, ప్రజలకు సత్వర సేవలందించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.ఈ పర్యటనలో బి.డబ్ల్యూ.ఓ. వేణుగోపాల్, సుల్తానాబాద్ తహసీల్దార్ బషీరోద్దీన్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు..

# నెహ్రూ ఆశయాలే మాకు స్ఫూర్తి..

**చొప్పదండి ఎమ్మెల్యే, డిసిసి అధ్యక్షులు మేడిపల్లి సత్యం**

**మాజీ ప్రధాని నెహ్రూ ఆలోచన విధానాలతో నేడు సస్యశ్యామలంగా ఉన్న భారత్**

**కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షుల వైద్యుల అంజన్ కుమార్**




కరీంనగర్, మే 27(వాయిస్ టుడే): భారత తొలి ప్రధానమంత్రి, భారతరత్న పండిట్ జవహర్ లాల్ నెహ్రూ వర్ధంతి సందర్భంగా కరీంనగర్ డిసిసి కార్యాలయంలో కార్యక్రమానికి చొప్పదండి ఎమ్మెల్యే,కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు డా.మేడిపల్లి సత్యం,సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులు అర్పించారు.కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నగరంలోని సవరన్ స్ట్రీట్ లో పాత నెహ్రూ విగ్రహం ఉన్న ప్రాంతంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్,మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నరసయ్య, అర్బన్ బ్యాంకు చైర్మన్ కర్ర రాజశేఖర్ హాజరై నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు సమర్పించి నివాళులు అర్పించారు.అనంతరం మేడిపల్లి సత్యం,అంజన్ కుమార్ మాట్లాడుతూ భారతదేశం మొట్టమొదటి ప్రధానమంత్రి అదే విధంగా జాతీయ ఉద్యమంలో మహాత్మా గాంధీతో కలిసి పోరాటం చేసిన జవహర్ లాల్ నెహ్రూ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వారికి ఘనంగా నివాళులర్పించారు.జవహర్ లాల్ నెహ్రూ స్వాతంత్ర ఉద్యమంలో 10 సంవత్సరాలకు పైగా జైలు జీవితం గడిపి స్వాతంత్ర సముపార్జనలో కీలకపాత్ర వహించిన గొప్ప నాయకుడు జవహర్లాల్ నెహ్రూ,ఒక గొప్ప సంపన్న కుటుంబంలో పుట్టి ఈ దేశం కోసం సర్వం త్యాగం చేసిన మహనీయులు,ఈ దేశం బాగుపడాలని ఉద్యమం చేపట్టి, స్వాతంత్ర్య అనంతరం ఈ దేశం మొట్టమొదటి ప్రధానిగా బాధ్యతలు చేపట్టి నాడు ఈ దేశంలో గుండు సూది కూడా తయారు కాని పరిస్థితుల్లో పంచవర్ష ప్రణాళికలను నెలకొల్పి బాక్రనంగల్ ప్రాజెక్టు, నాగార్జునసాగర్,శ్రీశైలం ప్రాజెక్ట్ లాంటి ఎన్నో సాగు త్రాగునీటి ప్రాజెక్ట్ లు నిర్మించి,నిర్మాణ దశలోనే కానీ స్వయంగా వాటిని పరిశీలించి పర్యవేక్షించి నేటికీ ఎంతో మన్నిక గల ప్రాజెక్టుగా ఉండడం వారి పని తనానికి నిదర్శనం.ఐఐటీలు, ఎయిమ్స్ ఇలా చెప్పుకుంటూ పోతే జవహర్లాల్ నెహ్రూ ఈ దేశాన్నీ అభివృద్ధి పథంలో నడిపించడానికి చేపట్టిన ఆలోచనలు సంస్కరణలు ఎన్నో ఉన్నాయి,వారి ఆశయ సాధన కోసం ఈరోజు కాంగ్రెస్ పార్టీ అగ్ర నేతలు సోనియా గాంధీ,రాహుల్ గాంధీ నిరంతరం దేశ అభ్యున్నతి కోసం అభివృద్ధి కోసం పోరాడుతున్నారు.కాంగ్రెస్ పార్టీషనులమైన మేమంతా వారి ఆశయ సాధన కోసం వారు చెప్పిన బాటలో నడుస్తూ పార్టీ పటిష్టత కోసం ప్రజా సేవ కోసం కృషి చేస్తున్నాము ఈ సందర్భంగా జవహర్ లాల్ నెహ్రూను స్మరించుకుంటూ వారికి ఘనంగా నివాళులు అర్పించుకోవడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమాలలో ఎండి తాజ్, మడుపు మోహన్,యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ముత్యం శంకర్ గౌడ్, ఉప్పుల అంజనీ ప్రసాద్,సరిల్ల ప్రసాద్,వరాల నర్సింగం,గుండాటి శ్రీనివాస్ రెడ్డి,అహమ్మద్ అలీ,అబ్దుల్ రహమాన్,వంగల విద్యాసాగర్, సువీన్ యాదవ్,మూల రవీందర్ రెడ్డి,రూపు రెడ్డి శ్రీనివాసరెడ్డి,గడప శ్రీనివాస్,సరిల్ల రతన్ రాజు, నిహాల్,కంకణాల అనిల్,విక్టర్, అమీర్, ఇమ్రాన్, కుంభాల రాజ్ కుమార్,శిల్ప,లాయికు,సత్తినేని శ్రీకాంత్, మేకల నరసయ్య,గడ్డం శ్రీరామ్,మంద మహేష్, మాజీద్ అలీ ఖాన్,వీరదేవేందర్,ఇమ్రాన్ గని పాల్గొన్నారు.



## కరీంనగర్ కాంగ్రెస్ ఎస్సీ విభాగం అధ్యక్షునిగా కొరివి అరుణ్ కుమార్

**ఢిల్లీలో నియామక పత్రం అందుకున్న అరుణ్ కుమార్**

కరీంనగర్, మే 27(వాయిస్ టుడే): జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం అధ్యక్షునిగా కొరివి అరుణ్ కుమార్ మరోసారి నియమితులయ్యారు. న్యూఢిల్లీలోని ఏఐసిసి కార్యాలయం ఇందిరా భవన్‌లో జరిగిన దక్షిణాది రాష్ట్రాల జిల్లా అధ్యక్షుల సమావేశంలో ఈ నియామకం జరిగింది.ఏఐసిసి ఎస్సీ విభాగం జాతీయ అధ్యక్షులు రాజేంద్రపాల్ గౌతమ్,ఎస్సీ విభాగం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు,మానకొండూరు ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ చేతుల మీదుగా కొరివి అరుణ్ కుమార్ నియామక పత్రాన్ని అందుకున్నారు.కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసి నూతన జిల్లా అధ్యక్షులకు దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా కొరివి అరుణ్ కుమార్ మాట్లాడుతూతనపై నమ్మకం ఉంచి రెండవసారి కరీంనగర్ జిల్లా ఎస్సీ విభాగం అధ్యక్షునిగా నియమించిన డా. కవ్వంపల్లి సత్యనారాయణకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.తన నియామకానికి సహకరించిన కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, చొప్పదండి ఎమ్మెల్యే డా. మేడిపల్లి సత్యం,సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.డా. కవ్వంపల్లి సత్యనారాయణ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ కరీంనగర్ జిల్లాలో ఎస్సీ విభాగం అభ్యున్నతికి కృషి చేస్తానని,జిల్లా విభాగాన్ని రాష్ట్రంలోనే ప్రత్యేక స్థానంలో నిలుపుతానని ఆయన అన్నారు.రాబోయే రోజుల్లో అందరినీ కలుపుకొని జిల్లా స్థాయి కమిటీలు వేసి కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి పాటుపడతానని తెలిపారు.



## ఇందిరమ్మ ఇండ్లతో నిరుపేదల కల సాకారం

**జిల్లాలో ఒకే రోజు 2700 ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశాలకు ఏర్పాట్లు**

**రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**గంభీరావుపేటలో నిర్మించిన ఇందిరమ్మ నమూనా గృహం ప్రారంభించిన కలెక్టర్.**

గంభీరావుపేట, మే 27 (వాయిస్ టుడే): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం తో ఇండ్లు లేని నిరుపేదల కల సాకారమవుతుందని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ అన్నారు. బుధవారం గంభీరావుపేట మండల కేంద్రం లోని మండల పరిషత్ కార్యాలయ సమీపంలో గృహ నిర్మాణ శాఖ ఆధ్వర్యంలో నిర్మించిన ఇందిరమ్మ నమూనా గృహాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం ఇప్పటివరకు జిల్లా వ్యాప్తంగా నిర్మాణం పూర్తయిన 2700 ఇందిరమ్మ ఇండ్లను వచ్చే నెల 1 వ తేదీన గృహ ప్రవేశాలు చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ కొమిరిశెట్టి విజయ, హౌసింగ్ పీడీ వెంకట మాధవ రావు, డీఈ సాజిద్, తహసీల్దార్ మారుతి రెడ్డి, ఎంపీడీఓ రాజేందర్, సర్పంచ్ పద్మ, తదితరులు పాల్గొన్నారు.ద



## వరి కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసిన హత్నూర తాసిల్దార్ పర్వీన్ షేక్

నర్సాపూర్ (వాయిస్ టుడే) : హత్నూర మండల పరిధిలోని కోడిపాక పల్పనూరు వడ్డేపల్లి గుండ్ల మాచునూర్ చింతలచెరువు గ్రామాలలో బుధవారం నాడు వడ్ల కొనుగోలు కేంద్రాలను ఆత్నూరతాసిల్దార్ ఆకస్మాత్తుగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆమె సూచించారు ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగంగా పూర్తి చేసి రైతులు ఎక్కువసేపు నిరక్షించకుండా చూడాలని అని తెలిపారు రైతులకు ఎలాంటి ఇబ్బంది కలిగిన తమ దృష్టికి తేవాలని హత్నూర తహశీల్దార్ సూచించారు.

## జహిరాబాద్ నూతన ఎస్సై లవ కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసి అభినందించిన ఝరాసంగం గ్రామ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సీనియర్ నాయకులు ల్యాఖత్ అలీ




ఝరాసంగం, మే 27 (వాయిస్ టుడే) : జహీరాబాద్ నియోజకవర్గ నూతన ఎస్సై లవ కుమార్ ను ఝరాసంగం గ్రామ కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సీనియర్ నాయకులు ల్యాఖత్ అలీ మర్యాదపూర్వకంగా బుధవారం కలిశారు. జహీరాబాద్ ఎస్సై చేపట్టే ప్రతి కార్యక్రమానికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశారు. అనంతరం ఎస్సైకు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ లవ కుమార్ మాట్లాడుతూ ప్రజల సహకారం ఉన్నంతవరకు మండలములో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా చర్యలు చేపడతామన్నారు. ట్రాఫిక్ నియంత్రించి చోరీలు జరగకుండా, నాటు సారా నియంత్రణకు చర్యలు చేపడతామన్నారు.



## రైతులకు అరిగోసపెడుతున్న రాష్ట్ర సర్కార్

కొనుగోలు ప్రక్రియలో జాప్యం

రేపు నిర్మల్ జిల్లాలో ఏలేటి మహేశ్వర్ రెడ్డి అధ్యక్షతన రైతుగోసబిబీజేపీ భరోసా కార్యక్రమం

నిర్మల్ జిల్లా మీడియా సమావేశంలో బీజేపీ రాష్ట్ర నాయకులు రావుల రాంనాథ్

నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే మే27: ఆరుగాలం శ్రమించి పంట పండిస్తున్న రైతన్నకు అండగా బీజేపీ రైతు గోస బి బీజేపీ బరోసా కార్యక్రమాన్ని చేపట్టి రాష్ట్ర వ్యాప్తంగా రైతులు పండించిన ధాన్యం రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యంతో కొనుగోలు కేంద్రాల్లోనే ఎక్కడికక్కడ కుప్పలుగా పేరుకుపోవడం మూలంగా గత మూడు రోజులుగా రాష్ట్ర బీజేపీ నాయకులు రాష్ట్ర వ్యాప్త పర్యటనలు చేస్తున్నారని, ఇందులో భాగంగా రేపు నిర్మల్ జిల్లాలో రైతులకు అండగా బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో పలు కొనుగోలు కేంద్రాలను బీజేపీ నాయకులు సందర్శించనున్నట్లు బీజేపీ రాష్ట్ర నాయకులు రావుల రాంనాథ్ జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో అన్నారు. రైతులు పండించిన వరి ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి, రైతులకు న్యాయం చేయాలనే లక్ష్యంతో బీజేపీ నాయకులు ఏలేటి మహేశ్వర్ రెడ్డి "రైతు గోస – బీజేపీ భరోసా" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ మేరకు రేపు జిల్లాలోని వివిధ వరి కొనుగోలు కేంద్రాలను సందర్శించి రైతుల సమస్యలను తెలుసుకొని, ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లనున్నారు.

పర్యటన వివరాలు

ఉదయం 10:00 గంటలకు -- మామడ వరి కొనుగోలు కేంద్రం సందర్శన

ఉదయం 11:30 గంటలకు -- సోన్ వరి కొనుగోలు కేంద్రం సందర్శన

మధ్యాహ్నం 12:30 గంటలకు దిలావర్‌పూర్ వరి కొనుగోలు కేంద్రం సందర్శన

సాయంత్రం 4:00 గంటలకు -- సారంగాపూర్‌లో "రైతు గోస – బీజేపీ భరోసా" బహిరంగ సభ

రైతుల పక్షాన నిరంతరం పోరాడుతున్న శ్రీ ఏలేటి మహేశ్వర్ రెడ్డి నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు మరియు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనవలసిందిగా రాంనాథ్ కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ముత్యం రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు సత్యం చంద్రకాంత్, జిల్లా కార్యదర్శి నర్సారెడ్డి, జిల్లా నాయకులు న్యూ వెల్మల్ సర్పంచ్ సాగర్ సోన్ నర్సాపూర్ మండలాల అధ్యక్షులు మార గంగారెడ్డి నరేందర్, పట్టణ కౌన్సిలర్లు గంజి రాజు, శ్రీరామోజీ నరేష్ అర్జున్, పట్టణ నాయకులు జుట్టు దినేష్, శ్రీకాంత్ రెడ్డి తో పాటు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

మిల్లుల వద్ద అన్‌లోడింగ్‌లో ఆలస్యం వద్దు

నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే మే27 : నిర్మల్ జిల్లాలో మిగిలి ఉన్న వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను తక్షణమే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన సోన్ మండల కేంద్రంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కేంద్రంలోని రికార్డులను పరిశీలించి, ఐకేపీ సిబ్బందికి పలు సూచనలు చేశారు. కేంద్రానికి వచ్చిన ధాన్యం పరిమాణం, ఇప్పటివరకు కొనుగోలు చేసిన ధాన్యం, తేమ శాతానికి వచ్చి ఇంకా తూకం వేయాల్సిన ధాన్యం వివరాలను అడిగి తెలుసుకున్నారు.

నిర్ణీత తేమ శాతానికి రాగానే ధాన్యాన్ని వెంటనే తూకం వేయాలని, లారీల ద్వారా మిల్లులకు తరలించాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ తూకం వేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో నిల్వ ఉండకూడదని కలెక్టర్స్పష్టం చేశారు. అంతకుముందు కలెక్టర్ జాఫ్రాపూర్ గ్రామంలోని పలు రైస్ మిల్లులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రాల నుంచి మిల్లులకు వస్తున్న ధాన్యం లారీల అన్‌లోడింగ్ ప్రక్రియను స్వయంగా పరిశీలించారు. మిల్లుల వద్ద వేచి ఉన్న లారీల వివరాలు, అన్‌లోడింగ్ వేగంపై అధికారులను ఆరా తీశారు. రానున్న రోజుల్లో వాతావరణ మార్పులు, వర్ష సూచనలను దృష్టిలో ఉంచుకుని ధాన్యం అన్‌లోడింగ్‌లో ఎలాంటి ఆలస్యం జరగకుండా చూడాలని సూచించారు. అవసరమైతే హమాలీల సంఖ్యను పెంచి ప్రక్రియను వేగవంతం చేయాలని మిల్లర్లకు స్పష్టం చేశారు. పౌరసరఫరాలు, మార్కెటింగ్, రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షిస్తూ రైస్ మిల్లర్లతో సమన్వయం చేసుకోవాలని ఆదేశించారు. అనంతరం మామడ మండలం కొరిటికల్ గ్రామంలోని రైస్ మిల్లులు, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ పరిశీలించారు. ధాన్యం కొనుగోలు, అన్‌లోడింగ్ ప్రక్రియలను వెంటవెంటనే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ తనిఖీల్లో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్ల పౌరసరఫరాల శాఖ అధికారులు రాజేందర్, సుధాకర్, తహసిల్దార్లు సంతోష్, శ్రీనివాస్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపిన బీసీ మైనార్టీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మహమ్మద్ ఇమ్రాన్



ఝరాసంగం మే 27 (వాయిస్ టుడే) : బక్రీద్ పండుగ సందర్భాన్ని పురస్కరించుకుని బీసీ మైనార్టీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మహమ్మద్ ఇమ్రాన్ తెలంగాణ రాష్ట్రంలోని మైనార్టీ సోదరి--సోదరులందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

త్యాగానికి నిదర్శనం

స్వార్థం, అసూయ, రాగద్వేషాలను విడిచి, మానవతా విలువలను పెంపొందించే ఈ పవిత్రమైన బక్రీద్ పండుగ ప్రతి ఇంటా సుఖసంతోషాలు నింపాలని ఆయన ఆశించారు. త్యాగ భావనను ప్రజల్లో వ్యాపింపజేసే ఈ పండుగ సమాజంలో ప్రేమ, ఐక్యతలను పెంచుతుందని చెప్పారు.

అల్లాహ్ ఆశీస్సులు ఎల్లప్పుడూ మీతోనే ఉండాలి

ఈ పవిత్ర రోజున అల్లాహ్ దయ, అనుగ్రహం ప్రతి ఒక్కరిపై కురవాలని, ప్రజల కోరికలు, కలలు నెరవేరాలని మహమ్మద్ ఇమ్రాన్ ప్రార్థించారు. "మీకు మరియు మీ కుటుంబ సభ్యులకు ఈద్ ముబారక్" అంటూ ఆయన అభినందనలు తెలిపారు. శాంతి, సంతోషాలు: ఈద్ అల్-అధా పండుగ ప్రజల జీవితాల్లో అపారమైన ఆనందం, శాంతి, విశ్వాసం నింపాలని, సమాజంలో సానుకూల వాతావరణం నెలకొనాలని ఆయన కోరుకున్నారు. ప్రేమ -- అనురాగాలు: త్యాగం, దానం, సేవా భావాలను పెంపొందించే ఈ పండుగ ప్రతి ఒక్కరి జీవితం సిరిసంపదలతో నిండిపోవాలని మహమ్మద్ ఇమ్రాన్ ఆకాంక్షిస్తూ... "అందరికీ బక్రీద్ శుభాకాంక్షలు!" అని తెలిపారు.

# గురుకులాలు పూర్తి స్థాయిలో సిద్ధం కావాలి

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



ఖమ్మం , మే 27( వాయిస్ టుడే ): ఖమ్మం కలెక్టరేట్‌లో బుధవారం ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టీ విక్రమార్క జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్., అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, పోలీస్ కమీషనర్ సునీల్ దత్, సంబంధిత అధికారులతో కలిసి గురుకుల, సంక్షేమ వసతి విద్యాసంస్థలపై సమీక్షించారు. ఈ సందర్భంగా లిడిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూలి జిల్లాలో ప్రతి సంవత్సరం గురుకుల పాఠశాలల్లో అడ్మిషన్లు పెరిగేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. సీట్లు పూర్తిగా భర్తీ కాని రెసిడెన్షియల్ పాఠశాలలపై ప్రత్యేకంగా అధ్యయనం చేసి కారణాలు గుర్తించి వెంటనే సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. వచ్చే విద్యా సంవత్సరం జూన్ 12 నుంచి ప్రారంభం కానున్న నేపథ్యంలో అన్ని వసతి విద్యా సంస్థలు పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉండాలని తెలిపారు. వేసవి కాలంలోనే అవసరమైన మరమ్మతులు, మౌళిక వసతుల పనులు పూర్తి చేయాలని సూచించారు.

ప్రతి రెసిడెన్షియల్ పాఠశాలలో డైట్ ఛార్జీలు, మెనూ వివరాలను తప్పనిసరిగా ప్రదర్శించాలని తెలిపారు. ప్రతి గురుకుల విద్యాసంస్థకు ఒక జిల్లా అధికారిని ఇన్‌చార్జిగా నియమించి, వారు ప్రతి నెల పాఠశాలలను సందర్శించి నివేదిక సమర్పించాలని ఆదేశించారు. జిల్లా అధికారులు రెగ్యులర్‌గా పాఠశాలలను సందర్శించి తనిఖీ నివేదికలు తప్పనిసరిగా నమోదు చేయాలని సూచించారు. వైద్యులు కూడా ప్రతి నెల విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని పరిశీలించాలని తెలిపారు. అద్దె భవనాల్లో కొనసాగుతున్న గురుకులాల పరిస్థితిపై సమగ్ర నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు. అవసరమైన మరమ్మతులు నిరంతరం చేపట్టాలని సూచించారు. ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న ఐదు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ భవనాల పనులను వేగవంతం చేయాలని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ గురుకులాల్లో ఎన్ని అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయో, యంగ్ ఇండియా పాఠశాలలు పూర్తయ్యాక ఎన్ని తరలించవచ్చో ముందస్తు ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు.ప్రాంతీయ సమన్వయకర్తలు వచ్చే 12 రోజుల్లో అన్ని పాఠశాలలను చెక్‌లిస్ట్ ప్రకారం పరిశీలించి సమగ్ర నివేదిక సమర్పించాలని ఆదేశించారు. వచ్చే విద్యా సంవత్సరానికి పాఠ్యపుస్తకాలు, యూనిఫాం లు విద్యార్థులకు సకాలంలో అందించడాన్ని అత్యంత ప్రాధాన్యతగా తీసుకోవాలని పేర్కొన్నారు.విద్యపై ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, భారీగా నిధులు వెచ్చిస్తున్న నేపథ్యంలో నిర్లక్ష్యానికి తావులేదని స్పష్టం చేశారు. సిబ్బంది జీతాలు, డైట్ ఛార్జీలు, అద్దెల చెల్లింపులు ప్రభుత్వం క్రమం తప్పకుండా చెల్లిస్తున్నదని తెలిపారు. మరమ్మతుల నిధులు కూడా విడుదల చేస్తున్న నేపథ్యంలో పనులు క్షేత్రస్థాయిలో వేగంగా జరిగేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల పనుల బిల్లులు అధికంగా క్లియర్ చేసినట్లు తెలిపారు. విద్యాశాఖ పనుల బిల్లుల చెల్లింపులకు డీఎంఎఫ్‌టీ నిధులను కూడా వినియోగిస్తామని చెప్పారు. విద్యా సంస్థ లకు ఉచిత విద్యుత్ అందుతున్న నేపథ్యంలో స్వంత భవనాల్లో నడుస్తున్న గురుకులాల్లో సోలార్ ప్యానెల్ల ఏర్పాటు కోసం కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.



## బక్రీద్ అంటేనే దాన ధర్మాలకు ప్రతీక

జహీరాబాద్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అస్మా

ఝరాసంగం మే 27 (వాయిస్ టుడే) : జహిరాబాద్ నియోజకవర్గంలోని మహిళా కాంగ్రెస్ కార్యాలయంలో ఈరోజు బక్రీద్ పండుగను పురస్కరించుకొని నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు చెందిన మైనారిటీ సోదరీమణులకు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి అస్మా గారు ప్రత్యేకంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన శ్రీమతి అస్మా గారు, "మతం ఏదైనా దానగుణం కలిగిన మానవత్వం గొప్పది. ఏ మతమైన తమకున్నంతలో ఇతరులకు దానం చేయమని బోధిస్తుంది. అన్ని గుణాల్లోనూ దానగుణమే ఉత్తమోత్తమమైనది," అని అన్నారు. అలాగే ఆకలి అందరికీ సమానం కాబట్టి ఈ పర్వదినం సందర్భంగా నిరుపేద కుటుంబాలకు శక్తికొద్దీ సహాయం చేయడం ద్వారా కొంతమంది ఆకలినైనా తీర్చగలిగామనే సంతృప్తి లభిస్తుంది అని పేర్కొన్నారు. కార్యక్రమానికి గ్రామాల నుండి వచ్చిన మహిళలు ఆనందాన్ని వ్యక్తం చేసి, మహిళా కాంగ్రెస్ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

## బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎంపీ నామ



ఖమ్మం , మే 27(వాయిస్ టుడే ): త్యాగం, సేవా భావానికి ప్రతీకగా బక్రీద్ పండుగ నిలుస్తుందని బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఈ పవిత్ర పండుగ సమాజంలో సోదరభావం, ప్రేమ, శాంతి సామరస్యాలను మరింత పెంపొందించాలని తెలిపారు. ప్రతి కుటుంబంలో సుఖసంతోషాలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు. ముస్లిం మైనార్టీల అభ్యున్నతికి గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చిందని ఆయన తెలిపారు. పేద ముస్లిం యువతుల వివాహాలకు షాదీ ముబారక్ పథకం ద్వారా ఆర్థిక సహాయం అందించడంతో పాటు, మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలల ద్వారా నాణ్యమైన విద్యను అందించిందన్నారు. విదేశీ విద్య పథకం ద్వారా ఉన్నత చదువులకు అవకాశాలు కల్పించడంతో పాటు మసీదులు, ఖబర్‌స్థాన్‌ల అభివృద్ధికి నిధులు కేటాయించిందని పేర్కొన్నారు. తెలంగాణలో అన్ని వర్గాల ప్రజలు సమానత్వంతో జీవించేలా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ ప్రభుత్వం పనిచేసిందని నామ తెలిపారు. మత సామరస్య పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు.

## ఏన్కూరులో వాటర్ క్యాన్ ధరల దోపిడీపై ఉక్కుపాదం

గ్రామసభల నిర్ణయాలతోనే ధరల ఖరారు

-- ట్రేడ్ లైసెన్స్ లేకుండా ప్లాంట్లకు నో ఎంట్రీ

ప్రజలకు అందుబాటు ధరల్లో స్వచ్ఛమైన తాగునీరు అందించాలంటూ అధికారుల కఠిన హెచ్చరికలు

ఏన్కూర్ (వాయిస్ టుడే) : ఖమ్మం జిల్లా ఏన్కూరు మండలంలో తాగునీటి వాటర్ క్యాన్ల ధరల పెంపుపై మండల అధికారులు సీరియస్‌గా స్పందించారు. రూ.10కు అందాల్సిన వాటర్ క్యాన్‌ను కొందరు నిర్వాహకులు రూ.20 వరకు విక్రయిస్తూ ప్రజలపై అదనపు భారం మోపుతున్నారన్న ఫిర్యాదుల నేపథ్యంలో మండల పరిపాలన అత్యవసర సమావేశాన్ని నిర్వహించి కఠిన నిర్ణయాలు తీసుకుంది.ఏన్కూరు మండల పరిధిలో పనిచేస్తున్న అన్ని =ూ వాటర్ ప్లాంట్ యాజమాన్యాలను మండల కార్యాలయానికి పిలిపించిన అధికారులు ధరల నియంత్రణ, నీటి నాణ్యత, ప్రభుత్వ నిబంధనలు, ట్రేడ్ లైసెన్సులు, ప్రజారోగ్య ప్రమాణాలపై సమగ్రంగా చర్చించారు.ఈ సందర్భంగా ఏన్కూరు వీూణూ పి. భాగ్యశ్రీ మాట్లాడుతూ తాగునీరు ప్రజల ప్రాథమిక హక్కు అని, దానిని వ్యాపార దోపిడీగా మార్చే ప్రయత్నాలను సహించబోమని స్పష్టం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు అందుబాటు ధరల్లో నాణ్యమైన తాగునీరు అందించడం ప్రతి ప్లాంట్ యాజమాన్య బాధ్యత అని పేర్కొన్నారు.ప్రతి వాటర్ ప్లాంట్ నిర్వాహకులు తప్పనిసరిగా సంబంధిత గ్రామపంచాయతీ నుంచి ట్రేడ్ లైసెన్స్ పొందాలని ఆదేశించారు. అదేవిధంగా ప్రతి గ్రామంలో ప్రత్యేక గ్రామసభలు నిర్వహించి వాటర్ క్యాన్ ధరలు, సరఫరా విధానం, నీటి నాణ్యతపై ప్రజల అభిప్రాయాలను సేకరించి గ్రామసభ తీర్మానం ఆధారంగానే భవిష్యత్ ధరలను నిర్ణయించాలని స్పష్టం చేశారు.ఇకపై అనుమతులు లేకుండా ప్లాంట్లు నిర్వహించడం, ధరలను ఇష్టారాజ్యంగా పెంచడం, నాణ్యత ప్రమాణాలు పాటించకపోవడం వంటి అంశాలను ప్రభుత్వం తీవ్రంగా పరిగణిస్తుందని హెచ్చరించారు. ప్రతి ప్లాంట్ తమ నీటి శుద్ధి విధానం, మినరల్ ప్రమాణాలు, ఫిల్ట్రేషన్ సామర్థ్యం, నీటి నాణ్యత పరీక్షల వివరాలను ప్రతి ఆరు నెలలకు ఒకసారి మండల అధికారులకు సమర్పించాలని సూచించారు.తహసీల్దార్ చి. శేషగిరిరావు మాట్లాడుతూ మండలంలోని పేద, మధ్యతరగతి కుటుంబాలు అధిక ధరల కారణంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని తెలిపారు. ప్రజల సమస్యలను దృష్టిలో పెట్టుకుని ఈ సమావేశాన్ని అత్యవసరంగా నిర్వహించామని చెప్పారు. ప్రజలకు న్యాయం జరిగేలా గ్రామపంచాయతీలతో సమన్వయం చేసుకుని కఠిన చర్యలు కొనసాగిస్తామని వెల్లడించారు.అదేవిధంగా ఈ అంశంపై =ఔూ శాఖ అధికారులకు కూడా సమాచారం జారీ చేయనున్నట్లు అధికారులు తెలిపారు. తాగునీటి సరఫరా, నాణ్యత ప్రమాణాలు, ప్లాంట్ల నిర్వహణపై =ఔూ శాఖ ప్రత్యేకంగా పర్యవేక్షణ చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. అవసరమైతే సంయుక్త తనిఖీలు నిర్వహించి నిబంధనలు ఉల్లంఘిస్తున్న ప్లాంట్లపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.మండల ప్రజలు కూడా అధికారుల చర్యలను స్వాగతిస్తూ వాటర్ క్యాన్ ధరలను నియంత్రించి అందరికీ అందుబాటులో ఉంచాలని కోరుతున్నారు. గ్రామసభల ద్వారా ప్రజాభిప్రాయాన్ని తీసుకుని నిర్ణయాలు తీసుకోవడం ప్రజాస్వామ్యపరంగా మంచి పరిణామమని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

## 13,14వ వార్డుల్లో సమస్యలను పరిశీలించిన మున్సిపల్ చైర్‌పర్సన్ బిరుదు రాధాకృష్ణ



సుల్తానాబాద్ పెద్దపల్లి జిల్లా మే-27 వాయిస్ టుడే : సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలో పూసాలలో గత రాత్రి కురిసిన గాలి వాన ప్రభావంతో పలు ప్రాంతాల్లో నష్టం సంభవించిన నేపథ్యంలో, మున్సిపల్ చైర్‌పర్సన్ బిరుదు రాధాకృష్ణ, పదమూడు పద్నాలుగ వ వార్డు కౌన్సిలర్ సిద్ధ తిరుపతి, వేగోళం పద్మ అబ్బయ్య గౌడ్ లతో కలిసి వర్ష ప్రభావిత ప్రాంతాలను సందర్శించి పరిస్థితులను పరిశీలించారు. పదమూడవ వార్డులో పశువుల కొట్టం కూలి నష్టం కౌన్సిలర్ సిద్ధ తిరుపతికి పదమూడవ వార్డు ఆరేపల్లి ప్రాంతంలో గాలి వాన తీవ్ర ప్రభావం కనిపించింది. బావు నాగరాజు ఇంటి ఆవరణలో ఉన్న పశువుల కొట్టం పూర్తిగా కూలిపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళనకు గురయ్యారు. అదృష్టవశాత్తూ ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు.అదే ప్రాంతంలో చీకట్ల లచ్చుమ్మ ఇంటి పైకప్పుకు అమర్చిన రేకులు గాలివాన కారణంగా దెబ్బతిని తీవ్ర నష్టం వాటిల్లింది. బాధిత కుటుంబాలను పరామర్శించిన మున్సిపల్ చైర్‌పర్సన్ వారికి ధైర్యం చెప్పారు. పద్నాలుగవ వార్డులో వేప చెట్టు కొమ్మ విరిగి పడి కౌన్సిలర్ వేగోళం పద్మ అబ్బయ్య గౌడ్ వార్డులోని కోట రాఘవరెడ్డి ఇంటి ఆవరణలో ఉన్న భారీ వేప చెట్టు మండ విరిగి పడింది. ఈ ఘటనతో ఇంటి పరిసర ప్రాంతం ప్రమాదకరంగా మారింది.సమాచారం అందుకున్న వెంటనే మున్సిపల్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని చెట్టు కొమ్మలను తొలగించి రాకపోకలకు అంతరాయం లేకుండా చర్యలు చేపట్టారు.

మున్సిపల్ సిబ్బంది తక్షణ సహాయక చర్యలు వర్ష ప్రభావిత ప్రాంతాల్లో మున్సిపల్ అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించి వెంటనే సహాయక చర్యలు కూలిన నిర్మాణాలను తొలగించడం, చెట్టు కొమ్మలను తొలగించడం, ప్రమాదకర ప్రాంతాలను గుర్తించడం వంటి పనులు వేగంగా నిర్వహించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన చర్యలు తీసుకుంటూ పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు అధికారులు తెలిపారు. అదేవిధంగా జవహర్ నగర్‌లో డ్రైనేజీల పరిశుభ్రత పనులు నాలుగ వ వార్డు జవహర్ నగర్ ప్రాంతంలో పర్యటించిన మున్సిపల్ చైర్‌పర్సన్ బిరుదు రాధాకృష్ణ అక్కడి డ్రైనేజీల పరిస్థితిని పరిశీలించారు. వర్షాకాలంలో నీటి నిల్వలు, దోమల సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యగా డ్రైనేజీలను శుభ్రపరచాలని సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. మున్సిపల్ కార్మికులు వెంటనే శుభ్రపరిచే పనులు చేపట్టి కాలువల్లో పేరుకుపోయిన చెత్తను తొలగించారు.రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని పట్టణ ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ చైర్‌పర్సన్ బిరుదు రాధాకృష్ణ సూచించారు. భారీ వర్షాలు, గాలివానల సమయంలో అవసరం లేకుండా బయటకు రావద్దని, పాత ఇళ్లు, చెట్లు, విద్యుత్ స్తంభాల సమీపంలో జాగ్రత్తగా ఉండాలని కోరారు.అత్యవసర పరిస్థితుల్లో వెంటనే మున్సిపల్ అధికారులకు సమాచారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు..

Printed by Published by : **Kotha Laxman** on behalf of Kotha Laxman, printed at and published at 10-5-336/2-1, Kishan Nagar, **Editor: Kotha Laxman.**